# చర్ల కాంగ్రెస్‌లో 'పదవి' మంట

14 పేజీలో...

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
ఆదివారం 31-05-2026 పేజీలు : 16

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను స్థానిక నిరుపేదలకు కేటాయించాలి:

### కలెక్టర్ మను చౌదరికి వినతి పత్రం సమర్పించిన ఎమ్మెల్యే కృష్ణారావు



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మే 30, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి ని కలిసి కూకట్పల్లి నియోజకవర్గం కైతలాపూర్ లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను స్థానిక నిరుపేదలకు, అలాగే కూకట్పల్లి నియోజకవర్గంకు చెందిన విలేకరులకు కేటాయించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల అమృత నగర్ తండావాసులకు 62 మంది లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించామని, అలాగే మిగిలినవి స్థానికులకు కేటాయిస్తూ, పత్రికా విలేకరులకు కేటాయించాలని కలెక్టర్ ని కోరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు,డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, సీనియర్ నాయకులు తులసిరావు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో చైర్మన్ డా. కె. కేశవరావు అధ్యక్షతన సమావేశం



హైదరాబాద్, మే 30 :: తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం ప్రభుత్వం నియమించిన కమిటీ శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో చైర్మన్ డా. కె. కేశవరావు అధ్యక్షతన సమావేశం అయ్యింది. కమిటీ సభ్యులు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరామ్, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్, మోతే శోభన్ రెడ్డి లు సంబంధిత ఉన్నతాధికారులతో జరిపిన ఈ సమావేశంలో విధి విధానాలు, ఉద్యమకారుల సమాచార సేకరణ తదితర అంశాలపై చర్చించారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం ప్రభుత్వం ఈ నెల 15వ తేదీన +.వా.ౕ.చీశీ.679 జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కమిటీ సచివాలయంలో మొదటి సారి నేడు సమావేశమైంది.

10 పేజీలో...




2 పేజీలో...

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మహిళా వారోత్సవాల్లో

-స్వయం సహాయక సంఘాలకు

## బ్యాంకు రుణాలు పంపిణీ

12 పేజీలో...

## చోరీ ఆటోల్లో చక్కర్లు.. ఒంటరి మహిళలే లక్ష్యం

2 పేజీలో...

# వివోఏల సమస్యలు పరిష్కరించాలి..

- ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.సీతారామయ్య వెల్లడి..



ఇల్లందు, మే 30(విజన్ ఆంధ్ర) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు వివోఏ ల సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింపచేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు)రాష్ట్ర ఉపాధ్యక్షులు జె. సీతారామయ్య,జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వి వో ఏ లసమస్యలు పరిష్కారం కై రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా ఇల్లందు ఐకెపి కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న సమ్మె శిబిరాన్ని శనివారం ఐ ఎఫ్ టి యు నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు.ఈసందర్భంగా వారు మాట్లాడాతు వివోఏ ల సమ్మెకు ఐఎఫ్టియు సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు.13 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం చెవిటి వాడి ముందు శంఖం వూదిన చందంగా, దున్నపోతుమీద వర్షం కురిసినట్లుగా వ్యవహరిస్తుందని విమర్శించారు.ఓట్ల ముందు మహిళలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక వాగ్దానాలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత మోసం చేసిందని విమర్శించారు.కనీస వేతనం నెలకి 32000 ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని,20లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, అర్హులైన వారిని సిసి లుగా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు.సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను ఐక్యంగా కొనసాగించాలని, పోరాటాన్ని ఉధృతం చేయాలని, ఐఎఫ్టియు మీకు అండగా నిలబడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు ఇల్లెందు ఏరియా కమిటీ కార్యదర్శి డి.మోహన్ రావు నాయకులు పల్లి సుధాకర్, వివోఏలు పాల్గొన్నారు.

# ఫీజుల దోపిడీకి కళ్లెం వేయాలి

- విద్యను వ్యాపారంగా మార్చొద్దు
- ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దోపిడీపై కఠిన చర్యలు తీసుకోవాలి
- జీఓ-46ను పూర్తిస్థాయిలో అమలు చేయాలి: యూఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్



కుత్బుల్లాపూర్, మే 30 (విజన్ ఆంధ్ర): రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మారుస్తున్నాయని యూఎస్ఎఫ్ఐ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి, జీఓ నెం.46ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శనివారం షాపూర్‌నగర్‌లో ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక మార్కులు, ర్యాంకుల పేరుతో విద్యార్థులు, తల్లిదండ్రులను ఆకర్షిస్తూ లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కార్పొరేట్ విద్యాసంస్థలు తమ ఇష్టానుసారంగా ఫీజులను నిర్ణయించడం వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక భారం మోస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా అన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఏకీకృత ఫీజు విధానం అమలు చేసేలా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని కోరారు. ఫీజుల నియంత్రణకు సంబంధించిన చట్టాలను కఠినంగా అమలు చేసి, విద్యార్థుల ప్రయోజనాలను కాపాడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో అనేక పేద, మధ్యతరగతి కుటుంబాలు తమ పిల్లల విద్య కోసం అప్పులు చేసి ఫీజులు చెల్లించాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి, నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు ప్రత్యేక నిధులు కేటాయించి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపర్చాలని కోరారు.

ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసి, ప్రతి విద్యార్థికి సమాన విద్యావకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని యూఎస్ఎఫ్ఐ తరపున ఎం. చంద్రకాంత్ విజ్ఞప్తి చేశారు.

# విద్యుత్ వైర్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగింపు

## స్థానికుల ఫిర్యాదుపై వెంటనే స్పందించిన కూన రాఘవేందర్ గౌడ్

కుత్బుల్లాపూర్, మే 30 (విజన్ ఆంధ్ర ): సూరారం డివిజన్ పరిధిలోని సంజయ్ గాంధీ నగర్ ప్రాంతంలో చెట్లు అధికంగా పెరిగి వాటి కొమ్మలు విద్యుత్ వైర్లపై పడుతూ ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను స్థానిక నాయకుడు కూన రాఘవేందర్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. విద్యుత్ శాఖ, మున్సిపల్ అధికారులను అప్రమత్తం చేసిన ఆయన, విద్యుత్ వైర్లకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించేలా చర్యలు చేపట్టించారు. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే అవకాశం తగ్గడంతో పాటు షార్ట్ సర్క్యూట్లు, అగ్ని ప్రమాదాలు వంటి ముప్పులు నివారించే పరిస్థితి ఏర్పడింది. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో కూన రాఘవేందర్ గౌడ్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వేగంగా స్పందిస్తున్నారని తెలిపారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని సమస్యను వెంటనే గుర్తించి అధికారుల సమన్వయంతో పరిష్కరించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల మెరుగుదల, భద్రతా చర్యల అమలులో ఇలాంటి తక్షణ స్పందన అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.

# చోరీ ఆటోల్లో చక్కర్లు.. ఒంటరి మహిళలే లక్ష్యం

## సీసీ కెమెరాల ఆధారంగా స్నాచింగ్ ముఠా గుట్టురట్టు

## నలుగురు అరెస్ట్.. మరో నిందితుడు పరారీ

## రూ.5 లక్షల విలువైన బంగారం, వాహనాలు స్వాధీనం




కుత్బుల్లాపూర్, మే 30 (విజన్ ఆంధ్ర) : చోరీ చేసిన ఆటోల్లో తిరుగుతూ తెల్లవారుజామున వాకింగ్‌కు వచ్చే ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకుని బంగారు గొలుసులు లాక్కెళ్తున్న స్నాచింగ్ ముఠాను జీడిమెట్ల పోలీసులు, సీసీఎస్ బృందం సంయుక్తంగా ఛేదించారు. సీసీ కెమెరాల ఫుటేజీలు, సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితులను గుర్తించి నలుగురిని అరెస్టు చేశారు. మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో శనివారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కుత్బుల్లాపూర్ డీసీపీ కోటిరెడ్డి కేసు వివరాలను వెల్లడించారు.

వ్యసనాల కోసం నేరాల బాట

జగద్గిరిగుట్ట పరిధిలోని ఎల్లమ్మబండ సిక్కు బస్తీకి చెందిన కొందరు యువకులు వెల్డింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే మద్యం, గంజాయి వంటి వ్యసనాలకు బానిసలైన వీరు సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో నేరాల బాట పట్టినట్లు విచారణలో తేలింది. ముందుగా ఆటోలను చోరీ చేసి, వాటిలో నగర శివారు ప్రాంతాలైన దుండిగల్, కుత్బుల్లాపూర్, కేపీహెచ్‌బీ, చింతల్ తదితర ప్రాంతాల్లో సంచరిస్తూ తెల్లవారుజామున వాకింగ్‌కు వచ్చే మహిళలను గమనించేవారు. ఒంటరిగా ఉన్న మహిళలను లక్ష్యంగా చేసుకుని బంగారు గొలుసులు, మొబైల్ ఫోన్లు లాక్కొని పరారయ్యేవారు.

మహిళపై దాడితో వెలుగులోకి

ఈ నెల 26న చింతల్‌కు చెందిన శ్రీలత అనే మహిళ ఉదయం 5 గంటల సమయంలో కుత్బుల్లాపూర్ జీహెచ్ఎంసీ కార్యాలయం సమీపంలో వాకింగ్ చేస్తుండగా ఆటోలో వచ్చిన నిందితులు ఆమెపై దాడి చేశారు. ఆమె మెడలోని రెండు తులాల బంగారు గొలుసుతో పాటు సెల్‌ఫోన్‌ను లాక్కొని పరారయ్యారు. ఘటనలో మహిళ గాయపడినట్లు పోలీసులు తెలిపారు. కాగా బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు.

ఆరు ప్రత్యేక బృందాల రంగప్రవేశం

ఘటన తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పోలీసులు ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలు, పాత నేరస్థుల కదలికలను విశ్లేషిస్తూ దర్యాప్తు కొనసాగించారు. చివరకు నిందితులు సిక్కు బస్తీ ప్రాంతంలో తలదాచుకున్నట్లు గుర్తించి పక్కా వ్యూహంతో అదుపులోకి తీసుకున్నారు.

పాత నేరస్థులే..!

పోలీసులు అరెస్టు చేసిన వారిలో దాంక్ గోవింద్ సింగ్ (24), భువాని కరణ్ సింగ్ (21), హర్దీప్ సింగ్ (19)తో పాటు ఓ మైనర్ బాలుడు ఉన్నట్లు డీసీపీ తెలిపారు. మరో నిందితుడు పరారీలో ఉండగా, అతడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. నిందితులపై గతంలో కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు క్రిమినల్ కేసులు నమోదై ఉన్నట్లు విచారణలో వెల్లడైంది. రూ.5 లక్షల ఆస్తి స్వాధీనం

నిందితుల వద్ద నుంచి ఒక ఆటో, హోండా డియో స్కూటర్, మొబైల్ ఫోన్, రెండు తులాల బంగారు గొలుసు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఆస్తి మొత్తం విలువ సుమారు రూ.5 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.

పోలీసు బృందానికి డీసీపీ ప్రశంసలు కేసును అత్యంత వేగంగా ఛేదించి నిందితులను పట్టుకున్న కుత్బుల్లాపూర్ ఏసీపీ బాల గంగిరెడ్డి, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ నాగేంద్రరావు, జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ మల్లేష్‌తో పాటు దర్యాప్తులో పాల్గొన్న పోలీసు సిబ్బందిని డీసీపీ కోటిరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. వాకింగ్‌కు వెళ్లే మహిళలు అప్రమత్తంగా ఉండాలి

తెల్లవారుజామున లేదా నిర్మానుష్య ప్రాంతాల్లో ఒంటరిగా వాకింగ్‌కు వెళ్లే మహిళలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సీసీ కెమెరాల ఏర్పాటు, అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 లేదా షీ టీమ్స్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

## కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన డీసీఓ

చిలిపిచేడ్ మే 30 విజన్ ఆంధ్ర: మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండలంలోని అజ్జమర్రి,బండాపోతుగల్,ఫైజాబాద్,చిలిపిచేడ్ గ్రామాలలో పిఏసిఎస్ సోమక్కపేట ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను శనివారం డీసీఓ (జిల్లా సహకార అధికారి) ఆకస్మికంగా తనిఖీ చేసి పర్యవేక్షించారు. వర్షంతో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి డిసిఓ మాట్లాడుతూ...లారీల కొరత కారణంగా ధాన్యం కొనుగోలు జాప్యం అయిందని,సకాలంలో ధాన్యాన్ని తరలించడానికి లారీల కొరత లేకుండా చూస్తామని,ట్రాక్టర్లు ఉన్న రైతులు ధాన్యాన్ని ట్రాక్టర్లలో మిల్లులకు తరలించాలని, మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని రైతులు ఎలాంటి అపోహలు నమ్మొద్దని, సాధ్యమైనంత త్వరగా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలనీ, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు రవాణా చేయడం, గన్ని సంచులు నిల్వలను పర్యవేక్షించాలని సొసైటీ సీఈఓ దత్తాత్రికి సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ దత్తాత్రి,నర్సింలు,రైతులు రాఘవరెడ్డి,మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఐటీ మంత్రి శ్రీధర్ బాబు బర్త్‌డే వేడుకలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ప్యాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య

మల్హర్, మే 30 విజన్ ఆంధ్ర : మలహర్ రావు మండల కేంద్రమైన తాడిచర్లలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. తాడిచర్ల ప్యాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య ముఖ్య అతిథిగా పాల్గొని నాయకులతో కలిసి మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. నిరంతరం ప్రజా శ్రేయస్సు కోరే మంత్రి శ్రీధర్ బాబు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఇప్ప మొండయ్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ కౌన్సిల్ మెంబర్ దండు రమేష్, సర్పంచ్ బండి స్వామి, మండల అధ్యక్షుడు బడితల రాజయ్య, మాజీ జెడ్పీటీసీ ఐత కోమల రాజి రెడ్డి మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**- దక్కన్ ఆగ్రో రీసార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ గోదాం సందర్శించిన అడిషనల్ కలెక్టర్ నగేష్**

చిలిపిచేడ్ మే 30 విజన్ ఆంధ్ర మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండలంలోని గౌతపూర్ గ్రామ శివారులో దక్కన్ ఆగ్రో రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ గోదాంను శనివారం నాడు జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ సందర్శించారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసి, లేబర్ హమాలీలను పెంచాలని మండల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అడిషనల్ నాగేష్ కలెక్టర్ మాట్లాడుతూ.. తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని నర్సాపూర్ లో రెండు గోదాములకు పంపిస్తామని, మిగతావన్నీ ఆగ్రో దక్కన్ గోదాం లోనే ధాన్యం బస్తాలను ఖాళీ ఇచ్చేస్తామన్నారు. లేబర్ ను పెంచి తొందరగా లారీలో ఉన్న ధాన్యాన్ని ట్రాక్టర్ లో ఉన్న ధాన్యాన్ని దించుకోవాలని ఇన్చార్జ్ తాహసిల్దార్ కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తహసిల్దార్ జహీర్, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ బీజేపీ మండల అధ్యక్షుడు నేరెళ్ళ శ్రవణ్ కుమార్ రెడ్డి అకాల మరణం తీరని లోటు సుద్దాల దేవయ్య గాజుల మల్లేశం

మల్యాల, మే 28 (విజన్ ఆంధ్ర):మల్యాల మండల మాజీ బీజేపీ అధ్యక్షుడు నేరెళ్ళ శ్రవణ్ కుమార్ రెడ్డి అకాల మరణం పట్ల పార్టీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గురువారం మల్యాల మండల బీజేపీ అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో శ్రవణ్ కుమార్ రెడ్డి సంతాప సభను నిర్వహించారు. ?ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ నాయకులు, కార్యకర్తలు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సంతాప సభలో పాల్గొన్న మాజీ మంత్రి సుద్దాల దేవయ్య మరియు మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం మాట్లాడుతూ.. శ్రవణ్ కుమార్ రెడ్డి అకాల మరణం పట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. సమాజ సేవలో, రాజకీయాలలో, వ్యక్తిగత జీవనంలో వారు చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని కొనియాడారు. వారి మరణం కుటుంబానికే కాకుండా, బీజేపీ పార్టీకి కూడా తీరని లోటని పేర్కొన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, శోకసతప్త కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సంతాప సభలో చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు, సర్పంచులు సంకుర్తి తిరుపతి, గడ్డం నడిపి మల్లేశం, వకలభరణం మౌర్య, మండల ఉపాధ్యక్షుడు గుగ్గిళ్ళ గంగరాజు, బీజేవైఎం మండల అధ్యక్షుడు పొన్నగంటి గౌతమ్రాజు, మహిళా మోర్చా అధ్యక్షురాలు అవుదుర్తి రమ, నాయకులు కటకం బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, గుండేటి గంగారం, రాచర్ల రమేష్, జనగాం రాములు, జవ్వాజి రాజకుమార్, నక్క ఆనందం, నీలం రవి, సంఘ శంకర్, షేర్ల పరుశురాం, గంగిశెట్టి రాజేశం, బండారి రాజు, జిల్లాల రమేష్‌లతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు అభిమానులు పాల్గొని నివాళులర్పించారు.

## కరీంనగర్ పార్లమెంట్‌లో కాంగ్రెస్ బలోపేతానికి కార్యాచరణ బూత్ కమిటీలు, మండల కమిటీల ఏర్పాటు వేగవంతం చేయాలి

**మీనాక్షి నటరాజన్**

**గాంధీభవన్ సమావేశంలో పాల్గొన్న కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ కూన శ్రీశైలం గౌడ్**



కుత్బుల్లాపూర్, మే 30 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): హైదరాబాద్‌లోని గాంధీభవన్ ప్రాంగణంలో ఉన్న ఇందిరా భవన్‌లో శనివారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ ఆధ్వర్యంలో కరీంనగర్, అదిలాబాద్, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గాల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ, పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బూత్ స్థాయి కమిటీలను, బూత్ ఏజెంట్లను, మండల కమిటీలను, అనుబంధ సంఘాల కమిటీలను త్వరితగతిన ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని సూచించారు. అదేవిధంగా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలు, కార్యాచరణపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేసేందుకు అవసరమైన సూచనలు, సలహాలను సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో గత వారం రోజులుగా నిర్వహించిన సమీక్షా సమావేశాలు, బీఎల్ఏల నియామకాలు, పార్టీ సంస్థాగత బలోపేతానికి సంబంధించిన అంశాలపై సమగ్ర నివేదికను పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌కు సమర్పించినట్లు తెలిపారు. అలాగే పార్టీ మరింత బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలను వారి దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, పార్లమెంట్ కోఆర్డినేటర్లు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, అసెంబ్లీ కోఆర్డినేటర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట.. అంగన్వాడి బాట

**- అంగన్వాడి చిన్నారులకు యూనిఫాంల పంపిణీ**

దౌల్తాబాద్, మే 30 ( విజన్ ఆంధ్ర): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా దౌల్తాబాద్,ఇండస్ట్రియల్ సెక్టార్ల పరిధిలోని పలు అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. స్థానిక సర్పంచులతో కలిసి ఐసీడీఎస్ సూపర్వైజర్లు గిరిజ, రేణుక చిన్నారులకు యూనిఫాంలు అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలు చిన్నారుల సమగ్ర అభివృద్ధికి తొలి వేదికలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. బాల్య దశలోనే పిల్లలకు నాణ్యమైన పోషకాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య పరిరక్షణ అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయవచ్చని అన్నారు. చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి



ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.

పిల్లల్లో క్రమశిక్షణ, సమానత్వ భావన పెంపొందించేందుకు యూనిఫాంల పంపిణీ దోహదపడుతుందని పేర్కొన్నారు. అలాగే అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న పోషకాహార సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడి కేంద్రాలకు పంపించి ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకోవాలని కోరారు.

కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు ప్రభుత్వ చర్యలను అభినందిస్తూ చిన్నారులకు యూనిఫాంల పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. యూనిఫాంలు అందుకున్న చిన్నారులు ఉత్సాహంగా కనిపించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, తల్లిదండ్రులు, చిన్నారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ముత్యంపేటలో ఘనంగా అమ్మ మాట - అంగన్‌వాడీ బాట

మల్యాల, మే 30 (విజన్ ఆంధ్ర): మల్యాల మండలం ముత్యంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని కొండగట్టు గ్రామంలో శనివారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మహిళా వారోత్సవాల్లో భాగంగా "అమ్మ మాట – అంగన్‌వాడీ బాట" కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.

?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ సిడిపిఓ వీరలక్ష్మి , సెక్టార్ సూపర్‌వైజర్ పవిత్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ పవిత్ర మాట్లాడుతూ.. గ్రామంలోని 3 నుండి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరినీ తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించాలని తల్లులకు పిలుపునిచ్చారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు కేవలం పౌష్టికాహారం అందించడమే కాకుండా, ఆటపాటలతో కూడిన నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తామని ఆమె స్పష్టం చేశారు. చిన్న వయసులోనే పిల్లల్లో మానసిక, శారీరక వికాసానికి అంగన్‌వాడీలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శోభ, గంగా, పద్మ, శారద, మమతలతో పాటు గ్రామ ప్రజలు, పెద్ద సంఖ్యలో తల్లులు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## గొడుగుపల్లి ప్రగతికి నిరంతర కృషి – సర్పంచ్ వనజ

దౌల్తాబాద్,మే 30 ( విజన్ ఆంధ్ర): గొడుగుపల్లి గ్రామ సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ మద్దెల వనజ అన్నారు. గ్రామంలో చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు సోమవారం పాలకవర్గ సభ్యులతో కలిసి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి సహకారంతో, దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దుర్గని దీపిక మధుసూదన్, పంచాయతీ కార్యదర్శి మల్లేశం,వార్డు సభ్యులు మద్దెల భాగ్యలక్ష్మి, మల్లేశ్,దుర్గని నర్సింలు, దూదెడ లక్ష్మి, సట్టా లింగం, నల్ల నరేష్, గ్రామ పెద్దలు శాల సత్తయ్య, బాలశేఖర్ రెడ్డి, నల్ల మల్లేశ్, దుర్గని జీవయ్య, దుర్గని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన సీఐటీయు 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

### - ఇల్లందు లో సీఐటియు జెండావిష్కరణలు..



ఇల్లందు, మే 30 (విజన్ ఆంధ్ర) సిఐటీయు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇల్లందు బిల్డింగ్ వర్కర్స్ అడ్డా, ఆర్టీసీ, ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ కొత్తబస్టాండ్ అడ్డా ల పై శనివారం జెండా ఆవిష్కరణలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ నబి, మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ లు పాల్గొని మాట్లాడుతూ 1970 లో మితవాద కార్మిక సంఘాలకు వ్యతిరేకంగా కార్మిక హక్కుల సాధన,కార్మికులను దోపిడీకి గురిచేస్తున్న కార్పోరేట్ శక్తులు, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న పాలక ప్రభుత్వాలకు కార్మికులాశ్రేయస్సు కోసం కార్మిక,కర్షక మైత్రి వర్ధిల్లాలనీ సీటు 1970 లో ఏర్పడ్డదని నాటి నుంచి నేటివరకు కార్మికులకోసం పనిచేస్తున్న సంఘం సిఐటీయు అని అన్నారు. నేటి నరేంద్రమోడీ ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని అన్ని కార్మిక సంఘాల ను ఐక్య పరిచి జాతీయ సార్వత్రిక సమ్మెలు చేస్తున్నదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 4లేబర్ కోడ్ లను అమలు చేయమని ప్రకటించాలని వారు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల వేతనాలు పెంచడం హర్షణీయమైనప్పటికీ పెంచిన పద్ధతి లో శాస్త్రీయత లేదని ఇప్పటికే కొన్ని పరిశ్రమలలో కాంట్రాక్ట్ కార్మికులు ఈ వేతనాలు పొందుతున్నారు కాబట్టి వేతన సవరణ చేయాలని ప్రభుత్వం ను కోరారు. ఈ కార్యక్రమంలోలక్ష్మణ్ పాసీ,వెంకన్న,సత్యనారాయణ కోరి, ఐవీలు అంజన్న, లక్ష్మన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన- టియుసిఐ..

### చనిపోయిన కార్మికుల కుటుంబంలో నుండి ఒకరికి ఉద్యోగం కల్పించాలి..



ఇల్లందు, మే 30(విజన్ ఆంధ్ర)తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్, టీయుసిఐ ఆధ్వర్యంలో ఈరోజు మున్సిపల్ కార్యాలయం ముందు మృతుల కుటుంబాలతో ధర్నా నిర్వహించారు. ఇల్లందు మే 30, మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరుగుతుండగా మున్సిపల్ కార్యాలయం ముందు మృతుల కుటుంబాలతో, టియుసిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర కమిషనర్ శ్రీకాంత్ , మృతుల కుటుంబాలు యూనియన్ జిల్లా కార్యదర్శి యాకుబ్ షావలినీ, కౌన్సిల్ సమావేశం చాంబర్కి పిలిపించి చర్చలు జరిపారు. ఈ చర్చల ప్రధానంగా ఇటీవల చనిపోయిన కార్మికుల కుటుంబాల నుండి ఒకరికి ఉద్యోగం కల్పించడం జరుగుతుందని వెంటనే వారి కుటుంబం నుండి ఉద్యోగం లోకి తీసుకోవాలని కోరగా, చైర్మన్ కమిషనర్ జోక్యం చేసుకొని ఒక నాలుగు రోజులు టైం ఇవ్వాలని ఈలోపు సమస్యని పరిష్కరించే వాళ్లకు ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, మున్సిపల్ కొమరయ్య దేవులపల్లి మోహన్ రావు అక్కపాక శ్రీధర్ జాడి శివకుమార్ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగిందని అన్నారు.

## మున్సిపాలిటీ సిబ్బంది ఊడల కృష్ణ నీ పరామర్శించిన పురపాలక సంఘ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్

కల్లూరు, మే 30(విజన్ అంధ్ర) : పట్టణంలోని ఉదయం రోజు వారి వృత్తి శానిటేషన్ మేస్త్రి ఊడల కృష్ణ కళ్ళు తిరిగి పడిపోవడంతో సదరు సిబ్బంది హుటాహుటీనా ఆసుపత్రికి తరిలించారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, కమిషనర్ సిహెచ్ రాజశేఖర్ ఆసుపత్రికి వెళ్లి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫ్రూట్స్ జ్యూస్ అందజేసి పరామర్శించి హాస్పటల్ డాక్టర్ ని ఆయన ఆరోగ్య విష్యాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు, యాసా నాగమణి శ్రీకాంత్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు ధరావత్ రవికుమార్ పాల్గొన్నారు.

# క్యాన్సర్‌పై పోరాటానికి అవగాహనే ఆయుధం

**కౌసల్య కాలనీలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం విజయవంతం**

**ముందస్తు గుర్తింపుతో ప్రాణాలను కాపాడవచ్చని కొలన్ రాజశేఖర్ రెడ్డి పిలుపు**

**ఆరోగ్య పరీక్షల్లో పాల్గొన్న కాలనీ వాసులు.. అవగాహన కార్యక్రమానికి విశేష స్పందన**



బాచుపల్లి, మే 30 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంపొందించి, ముందస్తు నిర్ధారణ ద్వారా ఆరోగ్య రక్షణను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో బాచుపల్లి పరిధిలోని కౌసల్య కాలనీలో శనివారం నిర్వహించిన క్యాన్సర్ అవగాహన, ఉచిత స్క్రీనింగ్ ఆరోగ్య శిబిరం విజయవంతంగా జరిగింది. స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిజాంపేట్ సర్కిల్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్ రెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, క్యాన్సర్ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే చికిత్స ద్వారా పూర్తిగా నియంత్రించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహించకుండా తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రస్తుతం మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా క్యాన్సర్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన అన్నారు. ఆరోగ్యమే ప్రతి కుటుంబానికి నిజమైన సంపద అని, అవగాహనతో పాటు ముందస్తు స్క్రీనింగ్ ద్వారానే ప్రాణాంతక వ్యాధులను అరికట్టవచ్చని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వైద్య నిపుణులు క్యాన్సర్ లక్షణాలు, ప్రమాద కారకాలు, నివారణ చర్యలు, చికిత్స అవకాశాలపై ప్రజలకు వివరించారు. అనంతరం పలువురికి ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సూచనలు అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాతి రెడ్డి, కె. ఇందిర, చంద్రమౌళి, వి. సత్య, కౌసల్య కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ (ఖజబౌా) అధ్యక్షుడు వి. రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ 17వ వార్డు అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. కాలనీ ప్రజలకు క్యాన్సర్‌పై అవగాహన కల్పించడం, ముందస్తు స్క్రీనింగ్ ద్వారా ఆరోగ్య రక్షణను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన వైద్య బృందానికి, అతిథులకు, ప్రజాప్రతినిధులకు, కాలనీ వాసులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

"ఆరోగ్యమే మహాభాగ్యం.. ముందస్తు గుర్తింపే క్యాన్సర్‌పై విజయం"

ప్రతి వ్యక్తి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి సమర్థవంతమైన చికిత్స పొందవచ్చని వైద్య నిపుణులు సూచించారు.

# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

మల్యాల, మే 30 (విజన్ ఆంధ్ర) : జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీగణేష్ దర్శించుకున్నారు. శనివారం ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ ముఖ్య అర్చకులు పెద్ద రాము, పవన్‌లు స్వస్తి వేదమంత్రాలతో పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు ఆయనకు శేష వస్త్రం కప్పి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ సూపరింటెండెంట్ ఉపాధ్యాయుల చంద్రశేఖర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్, ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ మరియు ఆలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కొండగట్టున భక్తుల కోలాహలం అంజన్న దర్శనానికి పోటెత్తిన జనం

మల్యాల, మే 30 (విజన్ ఆంధ్ర) : జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ అంజన్న క్షేత్రం భక్తులతో కిక్కిరిసిపోయింది. స్వామివారిని దర్శించుకునేందుకు తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకున్నారు. ముందుగా పవిత్ర కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం, స్వామివారి దర్శనానికి క్యూలైన్లలో వేచి ఉన్నారు. అంజన్నను దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం క్షేత్రపాలకుడైన శ్రీ బేతలస్వామి వారిని కూడా భక్తులు దర్శించుకుని పూజలు చేశారు. ఈ శనివారం ఆలయానికి సుమారు 30 వేల మందికి పైగా భక్తులు విచ్చేసినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, భక్తులకు ఇబ్బందులు కలగకుండా పోలీసులు గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు.

ఆలయ ఉప ప్రధాన అర్చకులు రంగయ్య, ముఖ్య అర్చకులు చిన్న మారుతి, పెద్ద రాము, పవన్, అభిలాష్‌లు భక్తులకు ప్రత్యేక పూజలు,



అర్చనలు నిర్వహించారు. భక్తులకు తాగునీరు, క్యూలైన్ల నిర్వహణలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈఓ ఎస్. అంజనారెడ్డి స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ హరిహర్నాథ్, సూపరింటెండెంట్లు చంద్రశేఖర్, సునీల్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొని భక్తులకు సేవలందించారు.

# లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



పెద్ద శంకరంపేట్: మే 30 :విజన్ ఆంధ్ర: పెద్దశంకరంపేట్ మండలం వీరోజీపల్లి, బద్దారం, గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు విరోజిపల్లి గ్రామానికి చెందిన శ్రావణి కి 25,000 రూపాయలు బుద్ధారం గ్రామానికి చెందిన జయంత్ కి 28,000 రూపాయలు

ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వారి ఆసుపత్రి వైద్య ఖర్చులకు నిమిత్తం మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రమేష్,మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురేష్ గౌడ్,మాజీ ఎంపీటీసీ దత్తు, మాజీ సర్పంచ్లు రవి, విట్టల్ గౌడ్, శంకరయ్య, శంకర్ గౌడ్, మాణిక్ రెడ్డి, వెంకట్ రెడ్డి,మాజీ కోఆప్షన్ సభ్యులు యాదుల, నాయకులు కాజా,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ, బిస్కెట్లు, టవల్స్ పంపిణీ

దౌల్తాబాద్,మే 30 (విజన్ ఆంధ్ర): మండల పరిధిలోని చెట్ల నర్సపల్లి గ్రామంలో ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు సర్పంచ్ దుబాషి లక్ష్మీ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు, బిస్కెట్లు, టవల్స్ పంపిణీ చేశారు. అలాగే కూలీలు ఎండకు ఇబ్బంది పడకుండా పనిస్థలంలో టెంట్ ఏర్పాటు చేసి నీడ సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దుబాషి లక్ష్మీ మాట్లాడుతూ, మండుతున్న ఎండల్లో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధిలో ఉపాధి హామీ కూలీల పాత్ర ఎంతో కీలకమైందని, వారి సంక్షేమానికి గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్న నేపథ్యంలో కూలీలు తగిన జాగ్రత్తలు పాటించాలని, తరచూ నీరు, మజ్జిగ వంటి



ద్రవపదార్థాలు తీసుకోవాలని సూచించారు. పనివేళల్లో విశ్రాంతి కోసం టెంట్ ఏర్పాటు చేయడం ద్వారా ఎండ ప్రభావం నుంచి కొంత ఉపశమనం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, దుబాషి భాస్కర్, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# వీఏఓ ల సమ్మెకు సంఘీభావం తెలిపిన రేగోడ్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**- వీఏఓ ల న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి**

**- బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్**

అందోల్ /మెదక్ మే 30(విజన్ ఆంధ్ర ): రేగోడ్ మండల కేంద్రంలో ఈ నెల 18 వ తేదీ నుండి తెలంగాణ రాష్ట్ర ఐకేపి, వీఏఓ సంయుక్త రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శాంతియుత నిరవధిక సమ్మె నిర్వహించడం జరుగుతుంది. వారికీ మద్దత్తుగా శనివారం నాడు రేగోడ్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు వీఏఓ ల న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరుతూ వారి సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్, మండల సర్పంచ్ ఫోరం మాజీ అధ్యక్షులు యం.రవీందర్, మాజీ ఎంపీటీసీ గొల్ల నర్సింలు, మాజీ సర్పంచ్ నర్సింలు, తుకారాం నాయక్, యువ నాయకులు గురునాథ్ రెడ్డి పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండానే అడ్మిషన్లు..

## తపస్య జూనియర్ కాలేజీపై ఏబీవీపీ ఆందోళన
## తల్లిదండ్రులను మోసం చేస్తున్నారంటూ ఆరోపణలు
## అనుమతి లేని విద్యాసంస్థలను సీజ్ చేయాలని ప్రభుత్వానికి డిమాండ్

కుత్బుల్లాపూర్, మే 30 ( విజన్ ఆంధ్ర ): అనుమతులు లేకుండానే అడ్మిషన్లు నిర్వహిస్తూ తల్లిదండ్రులను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపిస్తూ తపస్య జూనియర్ కాలేజీ ఎదుట అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. కూకట్పల్లి విభాగ్ పరిధిలోని సికింద్రాబాద్ జిల్లా అల్వాల్ నగర శాఖ ఆధ్వర్యంలో హైటెన్షన్ రోడ్డులో ఉన్న తపస్య జూనియర్ కాలేజీలో జరుగుతున్నట్లు ఆరోపిస్తున్న అడ్మిషన్ ప్రక్రియను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కూకట్పల్లి విభాగ్ కన్వీనర్ నాగేష్ మాట్లాడుతూ, తపస్య జూనియర్ కాలేజీకి సంబంధిత అధికారుల నుంచి ఎటువంటి అనుమతులు లేకపోయినా, కాలేజీ భవనం నిర్మాణం పూర్తికాకముందే అడ్మిషన్లు చేపడుతూ తల్లిదండ్రుల నుంచి భారీ మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని పలుమార్లు జిల్లా విద్యాశాఖ అధికారుల (ఐ×జూా) దృష్టికి తీసుకెళ్లినా చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. తపస్య జూనియర్ కాలేజీ, తపస్య డిగ్రీ కాలేజీ పేర్లతో విద్యాసంస్థలను నిర్వహిస్తున్నప్పటికీ, వాటికి అవసరమైన అనుమతులు లేవని




పేర్కొన్నారు. ఇటువంటి సంస్థలు విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు పూర్తిస్థాయిలో పరిశీలించి, ప్రభుత్వ అనుమతులు పొందిన విద్యాసంస్థల్లోనే తమ పిల్లలను చేర్పించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి అనుమతులు లేని కళాశాలలపై విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న సంస్థలను సీజ్ చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో అల్వాల్ నగర కార్యదర్శి రిషి, సంయుక్త కార్యదర్శి ఏకేందర్, యశ్వంత్, సంతోష్, సుశాంత్‌తో పాటు పలువురు ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### "విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం వద్దు"

అనుమతులు లేని కళాశాలల్లో అడ్మిషన్లు తీసుకోవడం వల్ల విద్యార్థులు భవిష్యత్తులో అనేక ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని ఏబీవీపీ నేతలు హెచ్చరించారు. తల్లిదండ్రులు కళాశాలల గుర్తింపు, అనుమతుల వివరాలను పరిశీలించిన తర్వాతే ప్రవేశాలు కల్పించాలని సూచించారు.

# మత్స్య సహకార ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ



**-ఎన్నికల అధికారి వి.అశోక్ కుమార్**

యాదాద్రి మే 30 వలిగొండ (విజన్ ఆంధ్ర) మత్స్య సహకార సంఘం ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నామినేషన్ల స్వీకరణ అనంతరం నిర్దేశిత చివరి రోజున ఉపసంహరణ ప్రక్రియ జరుగుతుందని ఎన్నికల అధికారి సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ వి అశోక్ కుమార్ తెలిపారు శనివారం మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో మత్స్య సహకార సంఘ భవనంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్య సహకార సంఘం ప్రొద్దుటూరు గ్రామానికి ఈనెల 18న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడం జరిగిందని ఎన్నికల నోటిఫికేషన్ లో భాగంగా 21న సాధారణ సమావేశం నిర్వహించి నోటీస్ ఇవ్వడం జరిగిందని. ఎన్నికల వీధి విధానాలను వివరించామన్నారు 3 రోజులు నామినేషన్లు వేశారని 78 మంది ఓటర్లకు 9 మంది పాలకవర్గ సభ్యులుగా దాసబోయిన రాజు. పెద్దబోయిన అభిరామ్. పెద్దబోయిన వెంకటేశం. పెద్దబోయిన సత్తయ్య. బుంగమట్ల నరసింహ. తాళ్ల సత్తయ్య. బోళ్ల శేఖర్. పెద్దబోయిన సీతారాములు. పెద్దబోయిన హరి. నామినేషన్లు వేశారని. స్క్రూటినీ పూర్తయి 9 మంది పాలకవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు 1వ తారీకు సోమవారం రోజున ఆ సంఘ భవనంలో ఉదయం 9 గంటలకు 9 మంది సభ్యులు సమావేశానికి. హాజరై. అధ్యక్షులు. ఉపాధ్యక్షులు. కార్యదర్శిని. ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపన్న..

భూపాలపల్లి జిల్లా, రేగొండ, మే 30 (విజన్ ఆంధ్ర) భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండలంలో ఇటీవల కాలంలో మృతి చెందిన కుటుంబాలను బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపన్న శనివారం పరామర్శించారు. మండలంలోని భాగిర్తి పేట గ్రామానికి చెందిన ఎండి యాకోబు పాషా, దుంపిల్లపల్లి గ్రామానికి చెందిన పల్లె వేన మొగిలి గత 6 రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శి ంచారు అలాగే కొడవటంచ గ్రామానికి చెందిన పూశాలమ్మ నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను విమర్శించారు ఈ కార్యక్రమాల్లో వారి వెంట రేగొండ మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ సుంకుల పల్లి గ్రామ సర్పంచ్ నీరటి రంజిత్ ఇతరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల బలోపేతమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- మహిళల ఆర్థిక సాధికారతకు అనేక సంక్షేమ పథకాలు: కొలన్ హన్మంత్ రెడ్డి**



కుత్బుల్లాపూర్, మే 30 (విజన్ ఆంధ్ర): మహిళల అభివృద్ధి, ఆర్థిక స్వావలంబన కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హనుమంత్ రెడ్డి పేర్కొన్నారు.

మహిళా వారోత్సవాల సందర్భంగా మేడ్చల్–మల్కాజిగిరి ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు ఆధ్వర్యంలో 292 సాయిబాబా నగర్ డివిజన్ పరిధిలోని అపురూప కాలనీలో ఉన్న విజయలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో మహిళా సంఘాల గ్రూపు సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన వివిధ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. మహిళా సంఘాలను మరింత బలోపేతం చేయడంతో పాటు, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సభ్యులకు తెలియజేశారు. మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని, స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని కుటుంబాలతో పాటు సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి మహిళ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో శ్రీధర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, హరికిరణ్, శ్యామ్, గురువా రెడ్డి, సతీష్ రెడ్డి, కరణ్, సీతారాం రెడ్డి, అంజి రెడ్డి, రాజు చారి, చందు నాగేశ్వర రెడ్డి, నాగశిరోమణి, శైలజ, ఆశా, పద్మ, పుష్ప, ఉషతో పాటు డివిజన్ కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి, శ్రీకృష్ణ దత్తాత్రేయ స్వామి వార్షికోత్సవాలు

దౌల్తాబాద్, మే 30(విజన్ ఆంధ్ర): దౌల్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో 22వ వార్షికోత్సవ మహోత్సవాలతో పాటు శ్రీకృష్ణ దత్తాత్రేయ స్వామి వార్షికోత్సవాన్ని భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడగా, భక్తుల రద్దీతో పుణ్యక్షేత్ర వాతావరణం నెలకొంది. ఉత్సవాల్లో భాగంగా ఉదయం నుంచి గణపతి పూజ, పుణ్యాహవచనం, హోమం, ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, స్వామివారి కళ్యాణ మహోత్సవం వంటి విశిష్ట పూజా కార్యక్రమాలను వేద పండితులు వెంకటేశం ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన పూజలు భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి. ప్రత్యేకంగా నిర్వహించిన స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని దైవ ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీపాలతో, పుష్పాలతో అందంగా అలంకరించారు. భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబ సౌఖ్యం, ఆయురారోగ్యాలు, గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్, ఉప సర్పంచ్ ఆది బాలకృష్ణ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ వార్షికోత్సవాలు గ్రామ ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడమే కాకుండా సామాజిక ఐక్యతకు కూడా దోహదపడుతున్నాయని తెలిపారు. స్వామివారి అనుగ్రహంతో గ్రామంలో సుఖశాంతులు, సస్యశ్యామలత నెలకొనాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ బుడ్డ రమేష్, మాజీ ఎంపీటీసీ ఆది వనిత వేణుగోపాల్, ఆది శివరాములు, పబ్బ అశోక్ గుప్త, శ్రీరామ్ చంద్రం గుప్త, గోపిశెట్టి శ్రీనివాస్ గుప్త, గంప రవి గుప్తతో పాటు గ్రామ పెద్దలు, భక్తులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టీపీఎఫ్ కరపత్రం ఆవిష్కరణ

కాటారం, మే 30 (విజన్ ఆంధ్ర) : ప్రజాస్వామ్య తెలంగాణ అమరవీరుల రాష్ట్ర సదస్సు సందర్భంగా శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ కరపత్రాన్ని ఆవిష్కరించింది. తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ముగింపు జూన్ రెండున నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం దొడ్డి కొమురయ్య హాల్ నందు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున టీపీఎఫ్ అమరుల వారోత్సవాల ముగింపు సదస్సు ఏర్పాటు చేసినట్లు టీపీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ తెలిపారు. మే 26 బెల్లి లలితక్క వర్ధంతి నుంచి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వరకు ప్రజాస్వామ్య తెలంగాణ అమరుల వారోత్సవాలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా జరుగుతున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టిపిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి, జిల్లా ఉపాధ్యక్షురాలు కుడిమేత సరస్వతి, కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అయితే బాపు, జిల్లా నాయకులు దారకొండ సూర్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో రాజీ పడేది లేదు

**-- ప్రజాసేవలో మరింత ముందడుగు..**

**-- సమాజ సేవ,విద్య,ఆరోగ్యంపై సర్పంచ్ ముందు చూపు**

**-- కలిసికట్టుగా పనిచేసే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం...**

**-- సర్పంచ్ హేమలత బాలాజీ**

కారేపల్లి,మే 31(విజన్ ఆంధ్ర) ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చాననీ,తాను చదువుకున్న చదువు నలుగురు బాగుకోసం ఉపయోగపడాలనేది తన లక్ష్యమని పోలంపల్లి సర్పంచ్ దిశా కమిటీ సభ్యురాలు ధరావత్ హేమలత బాలాజీ అన్నారు.గ్రామాల అభివృద్ధిలో మరెప్పుడూ లేని విధంగా గత ప్రభుత్వంలో చూడనీ అభివృద్ధి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో చూస్తున్నామని,సామాన్యుల బడుగు బలహీనుల కష్టాలను తీరుస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. ఉన్నత విద్యను అభ్యసించి గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే ఆకాంక్షతో రాజకీయాల్లోకి వచ్చానని, ప్రజల ఆశీస్సులతోనే ఈరోజు గ్రామాల అభివృద్ధిలో తాను భాగమయ్యానని అన్నారు. సర్పంచిగా గెలిచింది మొదలు గ్రామాల్లో చిన్నచిన్న సమస్యలతో మొదలుపెట్టి శాశ్వత పరిష్కారం దిశగా ప్రజా పాలన కొనసాగిస్తున్నానని అన్నారు.గడచిన కాలంలో వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్ నేతృత్వంలో ఎన్నో అభివృద్ధి పనులను ప్రారంభించామని అన్నారు.మోకాళ్ళ గ్రామం నుండి కోటిలింగాల వరకు బీటీ రోడ్డు నిర్మాణంకు రెండు కోట్ల 70 లక్షల తో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించామనీ అన్నారు.భాగ్యనగర్ నుండి పోలంపల్లి మీదుగా ఇల్లందు రోడ్డుకు కోటి 70 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టామని, పోలంపల్లి గ్రామంలో వీరభద్ర స్వామి గుడి వరకు ఐదు లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనులు, ధరావత్ బద్రి పొలం నుండి రైల్వే ట్రాక్ వరకు ఐదు లక్షల వ్యయంతో గ్రావెల్ రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేశామని అన్నారు.అంతేకాకుండా ఆంజనేయస్వామి గుడి ప్రాంతంలో భక్తులకు నీటి సమస్య తలెత్తకుండా ఎంపీ నిధుల ద్వారా 80 వేల వ్యయంతో బోరు నిర్మాణం చేపట్టామని అన్నారు. పేదోడి సొంతింటి కల సహకారం కోసం లబ్ధిదారులకు 20 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని,ఆ ఇండ్లు సైతం పూర్తయ్యాయని,ఇంకా 20 సాంక్షన్ లిస్టులో ఉన్నాయని అన్నారు. కమ్యూనిటీ బిల్డింగులు 3 మంజూరయ్యాయని, మోకాళ్ళ గుంపు గ్రామంలో ఒకటి గ్రౌండ్ లో పనులు చేపట్టామని అన్నారు. వీటితో పాటు తాగునీటి సమస్య,మోటార్ల కలెక్షన్లు,విద్యుత్ మోటార్ల రిపేర్లు తదితర అత్యవసర పనులను సైతం దగ్గరుండి



పనులను పరిశీలించి ప్రజలకు శాశ్వత పరిష్కారాన్ని చూపెడుతున్నామని అన్నారు.గ్రామాల అభివృద్ధిలో రాజీ పడేది లేదని, నిధులు ఏ రూపంలో వచ్చిన వాటిని గ్రామాల అభివృద్ధికి మరల్చడమే తమ ప్రధాన ధ్యేయమని సర్పంచ్ హేమలతా బాలాజీ అన్నారు.తమ కుటుంబానికి ఎలాంటి లాభాపేక్ష లేదని, పూర్తిస్థాయిలో సమాజ సేవ,విద్య,ఆరోగ్యం, కళలను ప్రోత్సహించడం తమ నైజం అని అన్నారు.రానున్న రోజుల్లో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నిలిపి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దటమే తమ ప్రధాన ధ్యేయమని తెలిపారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

పెద్ద శంకరంపేట్: మే 30 :విజన్ ఆంధ్ర: పెద్దశంకరంపేట్ మండలం వీరోజీపల్లి, బుద్ధారం, గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు విరోజిపల్లి గ్రామానికి చెందిన శ్రావణి కి 25,000 రూపాయలు బుద్ధారం గ్రామానికి చెందిన జయంత్ కి 28,000 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వారి ఆసుపత్రి వైద్య ఖర్చులకు నిమిత్తం మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రమేష్,మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురేష్ గౌడ్,మాజీ ఎంపీటీసీ దత్తు, మాజీ సర్పంచ్లు రవి, విట్టల్ గౌడ్, శంకరయ్య, శంకర్ గౌడ్, మాణిక్ రెడ్డి, వెంకట్ రెడ్డి,మాజీ కోఆప్షన్ సభ్యులు యాదుల, నాయకులు కాజా,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేయండి

### - కొత్త మేడేపల్లి గోత్తి కోయల వేడుకోలు

ఏన్కూరు, మే 30(విజన్ ఆంధ్ర): తమ పిల్లల చదువును దృష్టిలో ఉంచుకొని గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేయాలని ఆదివాసీ గ్రామమైన కొత్తమేడేపల్లి గొత్తి కోయలు అధికారులను వేడుకుంటున్నారు. కొత్త మేడేపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కంటైనర్ స్కూల్ ఏర్పాటుకు సన్నాహాలు చేయడంతో అడవిలో పర్మినెంట్ కట్టడాలకు అనుమతి లేదని అటవీ శాఖ అధికారులు నిలుపుదల చేశారు. దీంతో శనివారం డిఆర్ఓ రవికుమార్, మండల విద్యాశాఖ అధికారి పాకనాటి నాగిరెడ్డి ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు కొత్త మేడేపల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామస్థులతో మాట్లాడారు. అడవిలో పోడు కొట్టవద్దని, అడవి జోలికి వెళ్ళొద్దని అలా జరిగితే కొత్తమేడేపల్లి గ్రామంలో కంటైనర్ స్కూల్ ఏర్పాటుకు ఆటంకం ఏర్పడుతుందని వివరించారు. అడవి జోలికి తాము వెల్లబోమని, గ్రామంలో కంటైనర్ స్కూల్ ఏర్పాటు చేయమని గ్రామస్తులు అధికారులకు తేల్చి చెప్పారు. దీంతో డిఆర్ఓ రవికుమార్ గ్రామస్తులు అభిప్రాయాలను సేకరించి, రిపోర్ట్ ను ఉన్నతాధికారులకు పంపించేందుకు చర్యలు తీసుకున్నారు. త్వరలో గ్రామంలో కంటైనర్ స్కూల్ నిర్మాణం జరుగుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదివాసీ విద్యార్థుల చదువును దృష్టిలో ఉంచుకొని జిల్లా ఉన్నతాధికారులు కంటైనర్ స్కూల్ ను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అమ్మకు అక్షరమాల మహిళల ర్యాలీ

కాటారం, మే 30 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా వారోత్సవాల సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లో శనివారం అమ్మకు అక్షరమాల కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు కాటారం మండలంలోని జీవనజ్యోతి మండల సమాఖ్య (సెర్ప్) ఆధ్వర్యంలో ప్రజా పాలన– ప్రగతి ప్రణాళికలో మహిళా వారోత్సవాలు సందర్భంగా మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి వివిధ రకాల పథకాల గురించి, మహిళలకు ఇస్తున్న ప్రాధాన్యత గురించి మండల సమాఖ్య అధ్యక్షురాలు వర్జాన నాయకత్వంలో ర్యాలీ ద్వారా మండల కేంద్రంలో మహిళలకు అవగాహన కల్పించారు. అమ్మకు అక్షర మాల – ఉల్లాస్ లో భాగంగా వివిధ కారణాలవల్ల చదువు మధ్యలో ఆపేసి తిరిగి ఉల్లాస్ ద్వారా చదువు ప్రారంభించి విజయవంతంగా పరీక్షలు రాసిన మండలం లోని సంఘాల మహిళలైన బెస్ట్ లర్నర్స్ గారేపల్లి గ్రామానికి చెందిన బందెల కళ, ఆదివారం పేట గ్రామానికి చెందిన దానం భాగ్యలక్ష్మిని ప్రోత్సహిస్తూ మండల సమాఖ్య ఆధ్వర్యంలో సన్మానించారు. అదేవిధంగా




ప్రభుత్వం సెర్ప్ ద్వారా మహిళలకు అందిస్తున్న వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాల గురించి, వాటిని సద్వినియోగం చేసుకోవడం గురించి హాజరైన సభ్యులందరికీ మండల సమాఖ్య ఆఫీస్ బేరర్లు, సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రవీందర్ , కమ్యూనిటీ కో ఆర్డినేటర్ భట్టి రతన్ సింగ్, మహిళా సమాఖ్య ప్రతినిధులు సృజన, రజిత, అకౌంటెంట్, ఆపరేటర్ తదితరులు పాల్గొన్నారు.

## డేంజర్ జోన్ సమస్యకు శాశ్వత పరిష్కారం

### - మంత్రి శ్రీధర్ బాబుకు భూనిర్వాసితుల పాలాభిషేకం

మల్హర్, మే 30 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచర్లలో టీజీ జెన్కో ఓపెన్ కాస్ట్ మైనింగ్ డేంజర్ జోన్‌లోని గృహాల సేకరణకు రూ. 261 కోట్ల నిధులు విడుదల చేయించిన ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు భూనిర్వాసితులు ఘనంగా కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని తాడిచర్ల భూనిర్వాసితులు, పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో శనివారం భారీ కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్ ఆవరణలో మంత్రి శ్రీధర్ బాబు ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తమ సమస్య పరిష్కారానికి కృషి చేసినందుకు నిర్వాసితులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ దండు రమేష్, ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బడితల రాజయ్య, తాడిచెర్ల సర్పంచ్ బండి స్వామి, కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ, ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు, మల్లారం సర్పంచ్ మేకల రాజయ్య యాదవ్, నాయకులు



అజ్మీరా జంపయ్య, ఇందారపు చంద్రయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు కేసారపు చంద్రయ్య, భూ నిర్వాసితుల ఆర్గనైజింగ్ సెక్రటరీ తాండ్ర మల్లేష్, మాజీ సర్పంచ్ దన్నపనేని అశోక్ రావు, వార్డు సభ్యులు తిర్రి అశోక్, వొన్న తిరుపతిరావు, పైడాకుల దేవేంద్ర సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు సురేష్ రావు, బీర్నేని దుర్గాప్రసాద్, బూడిద రాజసమ్మయ్య, ఇందారపు శివ కుమార్, పైడాకుల బిక్షపతి, ఇందారపు ప్రభాకర్, భూనిర్వాసితులు, మహిళలు, కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శంకరంపల్లిలో మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

కాటారం, మే 30 (విజన్ ఆంధ్ర) : రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం శంకరం పెల్లిలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం శంకరంపల్లి సర్పంచ్ అజ్మీర కిషన్ నాయక్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీల మధ్య కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధి హామీ కూలీల మధ్య సర్పంచ్ వినూత్నంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం విశేషం కాగా ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబుకు ఉపాధి హామీ కూలీలు కృతజ్ఞతలు తెలిపారు.

## నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను మాత్రమే విక్రయించాలి

**-ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరకే విక్రయించాలి**

**- ఎరువుల డీలర్లకు అవగాహన సదస్సు...**

**- ఎరువుల విక్రయాల్లో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి : ఏడీఏ కరుణశ్రీ**

కారేపల్లి,మే 31 (విజన్ ఆంధ్ర)ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరకే విక్రయించాలని,ఎరువుల విక్రయాల్లో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని డివిజన్ వ్యవసాయ అధికారి కరుణ శ్రీ అన్నారు. శనివారం సింగరేణి మండలంలోని ఎరువులు,విత్తనాలు, పురుగుమందుల డీలర్లకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అప్పాయిగూడెం రైతు వేదికలో అవగాహన



సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఏడీఏ తుమ్మలపల్లి కరుణశ్రీ డీలర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలని,అధిక ధరలకు అమ్మితే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు కొనుగోలు చేసే ప్రతి ఎరువు,విత్తనం, పురుగుమందుకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని సూచించారు.నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను మాత్రమే విక్రయించి రైతులకు సహకరించాలని కోరారు.వ్యవసాయ శాఖ నిబంధనలు పాటిస్తూ పారదర్శకంగా వ్యాపారం నిర్వహించాలని,రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. పేరుపల్లి గ్రామంలో నిర్వహించిన రైతు అవగాహన కార్యక్రమంలో పంట అవశేషాలను కాల్చకుండా భూమిలో దున్నుకోవాలని,రైతులందరూ విధిగా రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి (ఏవో) భట్టు అశోక్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈవో) మున్నీ, సింగరేణి మండల ఎరువులు,విత్తనాలు, పురుగుమందుల డీలర్లు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కప్ కబడ్డీలో రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థి

### హుస్నాబాద్ విద్యార్థికి రావడంపై పలువురి హర్షం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 4 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో జరిగిన సిఎం కప్ క్రీడాపోటీలలో భాగంగా మొదటగా కబడ్డీ ఆటలో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థి మండల విభాగంలో మొదటి స్థానం తదుపరి జిల్లాస్థాయిలో మొదటిస్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికై రాష్ట్రస్థాయిలో బంగారుపతకం సాధించిన ఎమ్.రిషి కుమార్ ను శ్రీ చైతన్య స్కూల్ విద్యాసంస్థల చైర్మన్ శ్రీ విద్య సిబ్బంది అభినందనించారు. ఈ సందర్బంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులను ఆటలో కూడా రాణించే విధంగా పాఠశాల ప్రోత్సాహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి.రాము సిద్దిపేట జోన్ ఏజిఎమ్ మధుసూదన్ కో-ఆర్డినేటర్ రాంబాబు, డీన్ ,క్రీడోపాధ్యాయులు మరియు పాఠశాలబృందం అభినందించారు.

## జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కావలి చంద్రయ్యకు గ్రామస్థుల అభినందనలు

- చర్ల తిరుమలాపూర్ గ్రామంలో ఘనంగా సన్మాన కార్యక్రమం
- గ్రామానికి గర్వకారణమని నేతల ప్రశంసలు
- సర్పంచ్ గాజుల కృష్ణ, మాజీ సర్పంచ్ ఎం. రాములు ఆధ్వర్యంలో శాలువాతో సత్కారం

కుత్బుల్లాపూర్, మే 30 (విజన్ ఆంధ్ర ): చర్ల తిరుమలాపూర్ గ్రామానికి చెందిన కావలి చంద్రయ్య ఇటీవల మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గ్రామంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గాజుల కృష్ణ, మాజీ సర్పంచ్ ఎం. రాములు, గ్రామ సెక్రటరీ నారాయణమ్మ కలిసి ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కావలి చంద్రయ్య గ్రామానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఆయన నాయకత్వ లక్షణాలు, సేవాభావం, ప్రజల పట్ల అంకితభావం కారణంగానే ఈ స్థాయికి ఎదిగారని ప్రశంసించారు. ఇంకా ఉన్నత పదవులు పొందుతూ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఆయనకు ఈ పదవి రావడంతో గ్రామ ప్రజల్లో ఆనందం, ఉత్సాహం నెలకొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముచునూరు స్వామి గౌడ్, మల్లెల యాదగిరి, ఎం. లక్ష్మయ్య, మిరియాల సాయి కిరణ్, కుమ్మరి రామకృష్ణ, ఎం. నాగేంద్ర గౌడ్, కావలి శ్రీను, కావలి సుధాకర్, వడ్డెమన్ శేఖర్, కావలి కాశీనాథ్, అలాటి శేఖర్, వంగ లక్ష్మయ్య.



# టీజీఈసెట్-2026లో ప్రతిభ చాటిన బానోత్ ప్రతిభాశ్రీ

### - కెమికల్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ ర్యాంక్ -- గ్రామానికి గర్వకారణం

టేకులపల్లి మే 30 (విజన్ ఆంధ్ర) టీజీఈసెట్ -2026 ఫలితాల్లో బానోత్ ప్రతిభాశ్రీ విశేష ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందింది. ఇంజినీరింగ్ డిగ్రీ రెండో సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్షలో ఆమె కెమికల్ ఇంజినీరింగ్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ ర్యాంక్ సాధించి అందరి ప్రశంసలు అందుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలానికి చెందిన రాజు తండ ప్రభుత్వ ఉపాధ్యాయుడు బానోత్ మాన్సింగ్, జ్యోత్స్న దంపతుల రెండో కుమార్తె అయిన ప్రతిభాశ్రీ ప్రస్తుతం హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, రామంతాపూర్‌లో కెమికల్ విభాగంలో విద్యనభ్యసిస్తోంది. తాజాగా విడుదలైన టీజీఈసెట్-2026 ఫలితాల్లో కెమికల్ విభాగంలో రాష్ట్ర రెండో ర్యాంక్ సాధించడమే కాకుండా, ఇంటిగ్రేటెడ్ కేటగిరీలో 934వ ర్యాంక్‌ను కూడా కైవసం చేసుకుంది. పరిమిత వనరులు ఉన్నప్పటికీ పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర కృషితో ఉన్నత ఫలితాలు సాధించవచ్చని ప్రతిభాశ్రీ తన విజయంతో నిరూపించింది.



చదువుపై ఆమెకు ఉన్న అంకితభావం, కష్టపడే తత్వమే ఈ ఘన విజయానికి కారణమని తల్లిదండ్రులు, అధ్యాపకులు పేర్కొన్నారు. ప్రతిభాశ్రీ సాధించిన ఈ విజయంపై గ్రామస్తులు, స్నేహితులు, బంధువులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆమెను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి కుటుంబానికి, గ్రామానికి, రాష్ట్రానికి మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# వీధి కుక్కలు, కోతుల బెడదపై ప్రశ్నించిన కౌన్సిలర్ అసాది మధు సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతాం

బెల్లంపల్లి మే 30 విజన్ ఆంధ్ర బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సాధారణ సమావేశంలో పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలు చర్చకు వచ్చాయి. ఈ సందర్భంగా 14వ వార్డు కౌన్సిలర్ అసాది మధు వీధి కుక్కలు, కోతుల బెడదపై ఆందోళన వ్యక్తం చేశారు.

పట్టణంలో వీధి కుక్కలు, కోతుల సంచారం రోజురోజుకూ పెరుగుతోందని, ఇటీవల పలువురిపై కుక్కల దాడులు జరిగిన ఘటనలను ప్రస్తావిస్తూ ప్రజల భద్రత కోసం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో వింత వ్యాధులతో బాధపడుతున్న కుక్కల సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

అదేవిధంగా పట్టణానికి శాశ్వత డంపింగ్ యార్డు ఏర్పాటు అంశాన్ని కూడా సమావేశంలో లేవనెత్తారు. పట్టణ పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలని సూచించారు. కౌన్సిలర్ మధు ప్రస్తావనపై స్పందించిన మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి, కమిషనర్ తన్నీరు రమేష్ సమస్య తీవ్రతను గుర్తించామని తెలిపారు. వీధి కుక్కలు, కోతుల బెడద నివారణకు అవసరమైన చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి త్వరలోనే కార్యాచరణ రూపొందించి అమలు చేస్తామని వెల్లడించారు.

# వరి ధాన్యం తరలింపునకు సత్వర చర్యలు చేపట్టాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ ఆవేశం

కాటారం, మే 30 (విజన్ ఆంధ్ర) : వరి ధాన్యం తరలింపునకు అవసరమైన హమాలీలను అదనంగా పెట్టి సత్వర చర్యలు చేపట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. శనివారం ఆయన కాటారం మండలంలోని వరి ధాన్యం నిల్వలను పరిశీలించారు. మండలంలోని రుద్ర జిన్నింగ్ మిల్లును, మీనాక్షి కాటన్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రుద్ర జిన్నింగ్ మిల్లులో ఈనెల 24 నుంచి రికార్డులను పరిశీలించారు. కాగా 66 లారీలలో 50 వేల 523 బ్యాగులు అన్లోడ్ చేయకుండా ఉన్నాయని, అలాగే మీనాక్షి కాటన్ మిల్లులో 16 లారీలలో 11వేల 5 వందల సంచులు అన్లోడ్ గా నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా జిన్నింగ్ మిల్లులో వరి ధాన్యం నిల్వ చేసినట్లు వివరించారు. కాగా ఎగుమతి, దిగుమతుల కోసం అదనంగా హమాలీల సంఖ్యను పెంచి



సత్వరమే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం ఆర్డిఓ రవీందర్, తహసిల్దార్ నాగరాజు, పౌరసరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# బూత్ లెవెల్ ఏజెంట్లను అన్ని డివిజన్లకు అధ్యక్షులను త్వరితగతిన ఏర్పాటు చేయాలి

### బూత్ లెవెల్ ఏజెంట్లను అన్ని డివిజన్లకు అధ్యక్షులను త్వరితగతిన ఏర్పాటు చేయాలి:

### ఏఐసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజ్,

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 30, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): గాంధీ భవన్ ప్రాంగణంలోనీ ఇందిరా భవన్ లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ ఏఐసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజ్, ఏఐసీసీ సెక్రెటరీ సచిన్ సావంత్, ఆధ్వర్యంలో జరిగిన మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గశీ సమావేశంలో బండి రమేష్ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏ ఐసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ, పార్లమెంటు పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బూత్ లెవెల్ ఏజెంట్లను, అన్ని డివిజన్లకు అధ్యక్షులను ,ఇతర అనుబంధ



సంఘాల కమిటీలను త్వరితగతిన ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సమావేశాన్ని ఉద్దేశించి మీనాక్షి నటరాజన్ తెలియజేశారు.

పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో గ్రామస్థాయి నుండి సంస్థగతంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకోవలసిన సలహాలు సూచనలను సమావేశంలో వివరించారు.

కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ, మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలో కూకట్పల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో బి ఎల్ ఎ ల నియామకాలపై నిర్వహించిన సమావేశాలపై పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్, ఏఐసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజ్ ,కు పూర్తి స్థాయి నివేదికను అందించి పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలను అంద చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, పార్లమెంట్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## అన్న ప్రసాద వితరణ గొప్ప పుణ్యకార్యం : శ్రీనివాస్ గౌడ్

చేవెళ్ల, మే 30 (విజన్ ఆంధ్ర): అన్న ప్రసాద వితరణ గొప్ప పుణ్యకార్యమని, దీని ద్వారా మానవతా విలువలు చాటుతూ సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి పుష్కరిణి (గుండం) సమీప హనుమాన్ దేవాలయంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అన్న ప్రసాద వితరణ సేవను ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవర వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం గొప్ప పుణ్యకార్యమని, ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో సేవా భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. దేవాలయాల వద్ద నిర్వహించే అన్న ప్రసాద వితరణ సేవలు భక్తి, మానవత్వానికి ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. అనంతరం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... హనుమాన్ దేవాలయంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి భక్తుల నుంచి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజలకు మరింత చేరువయ్యే ప్రయత్నం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, పాండు యాదవ్, బల్వంత్ రెడ్డి, హనుమాన్ దేవాలయ కమిటీ సభ్యులు భక్తులు, పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కుల పంపిణీ

ముధోల్: 30మే:విజన్ ఆంధ్ర. ముధోల్ నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే రామారావు పటేల్ చేతుల మీదుగా ముధోల్, బాసర మండలాలకు మంజూరైన 117 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి కొండంత భరోసాగా ఉంటుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా మార్క్ ఫెడ్, మహిళ సంఘాల ఆధ్వర్యంలో జొన్న కొనుగోలు కేంద్రా న్ని ఆయన చేతుల మీదుగా ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వం క్వింటాల్ కు రూ.3699 మద్దతు ధరను ఇస్తుందని రైతులు దళారులకు విక్రయించకుండా గిట్టుబాటు ధరను పొందాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను అభివృద్ధి చేసేందుకు వివిధ కార్యక్రమాలను చేపడుతుం దన్నారు. వ్యవసాయ పనిముట్ల ను సబ్సిడీ కింద అందజేస్తుందని పేర్కొ న్నారు.అదే విధంగా ముధోల్ మహిళ సమైక్య సంఘా లకు రూ.10కోట్ల 27లక్షల50వేల బ్యాంకు రుణాల చెక్కులను ఎమ్మె ల్యే అందజేశారు. దీంతోపాటు ఎన్ఆర్ఎల్ఎం కేంద్ర నిధుల ద్వారా గొర్రె పిల్లల పెంపకం, గడ్డి విత్తనాలు, షాప్ కట్టర్ కొనుగోలు కోసం రూ.5 లక్షల 20వేల చెక్కులను అందజేశా రు. మహిళ సంఘాల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నా అన్నారు.ఈ కార్యక్రమంలో ముధోల్,బాసర తహసిల్దార్ లు శ్రీలత,పవన్ చంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, ఎంపీడీవో లవ కుమార్, ఏపీఎం గురుచరణ్, ముధోల్ సర్పంచ్ షబానా ఏజాజోద్దిన్, ఉప సర్పంచ్ కోరి లావణ్య సాయినాథ్, సర్పంచు లు కిష్టయ్య,రావుల శ్రీనివాస్,ఆత్మ స్వరూప్, గంగాధర్, కాంతారా వు,నాయకులు నర్సాగౌడ్, సతీష్ శ్వర్ రావు తాటివార్ రమేష్,సతీష్ రెడ్డి, ఆకుల కిషన్,మోహన్ యాదవ్, సాయినాథ్,మహిళా సంఘాలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలే చిన్నారుల భవిష్యత్‌కు తొలి పునాది : దేవర సమత వెంకటరెడ్డి

చేవెళ్ల, మే 30 (విజన్ ఆంధ్ర): అంగన్వాడీ కేంద్రాలే చిన్నారుల భవిష్యత్‌కు తొలి పునాదిగా నిలుస్తున్నాయని మున్సిపల్ చైర్పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం చేవెళ్ల అంగన్వాడీ సెంటర్ -1, 2లలో నిర్వహించిన అమ్మ మాట - అంగన్వాడీ బాట కార్యక్రమంలో ఆమెతో పాటు 12వ వార్డు కౌన్సిలర్ మనిషాఅనంత్‌రెడ్డి, 14వ వార్డు కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఒకటవ తరగతిలో ప్రవేశించే విద్యార్థులకు విద్యారంభ ధ్రువపత్రాలు అందజేశారు. మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులను కొత్తగా అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు చేసి వారికి యూనిఫాంలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చిన్నారుల విద్య, ఆరోగ్యం, పోషకాహార పరిరక్షణలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ రేవతి, అంగన్వాడీ టీచర్లు ఉమ, ప్రవీణ, కుమారి, లక్ష్మీ, పిల్లలు, తల్లిదండ్రులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల సాధనలో సిఐటియు పోరాటాలు చిరస్మరణీయం సిఐటియు 56వ ఆవిర్భావ దినోత్సవం

భువనగిరి పట్టణంలో ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ మాట్లాడుతూ
దేశంలోని కార్మిక, కూలీ వర్గాల హక్కుల పరిరక్షణ కోసం గత 56 సంవత్సరాలుగా నిరంతర పోరాటాలు సాగిస్తున్న సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని భువనగిరి పట్టణంలో ఇండస్ట్రియల్ లో కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ సిఐటియు జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల ఎనిమిది గంటల పని దినం, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత వంటి అనేక హక్కులు కార్మిక ఉద్యమాల ఫలితంగానే సాధ్యమయ్యాయని తెలిపారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా విధానాలు అమలు చేస్తున్నాయని విమర్శించారు.

అసంఘటిత రంగ కార్మికులు, ఉపాధి హామీ కార్మికులు, పారిశుద్ధ్య కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిరంతరం పోరాడుతుందని తెలిపారు. కార్మికుల ఐక్యతే వారి బలం అని, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మరింత సంఘటితంగా ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు.

కార్మిక వర్గ విముక్తి, సమాన హక్కులు, సామాజిక న్యాయం సాధన కోసం సిఐటియు తన పోరాట పంథాను కొనసాగిస్తుందని పేర్కొన్నారు. నూతన లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రత్యేక తీర్మానం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కార్మి కుల హక్కులను బలహీనపరిచే ఈ కోడ్ల అమలును అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన కనీస వేతనాల్లో శాస్త్రీయత లోపించిందని విమర్శించారు. పెరిగిన నిత్యావసర ధరలు, జీవన వ్యయం, కార్మిక కుటుంబాల అవసరాలను పరిగణనలోకి తీసుకోకుండా వేతనాలు నిర్ణయించారని ఆరోపించారు. కార్మికులకు గౌరవప్రదమైన జీవనం అందేలా శాస్త్రీయ ప్రమాణాలతో కనీస వేతనాలను పునర్నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలన్నింటిపైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని వారు కోరారు. నూతన లేబర్ కోడ్ల ఉపసంహరణ, శాస్త్రీయ ప్రమాణాలతో కనీస వేతనాల నిర్ణయం, అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రత, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించకపోతే సీఐటీయూ ఆధ్వర్యంలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు భువనగిరి పట్టణ కన్వీనర్ గంధ మల్ల మాతయ్య సరస్వతి గ్యాస్ నాయకులు ఆనగంటి వెంకటేష్ మల్లారెడ్డి కొలుపుల నాగరాజు ఎల్లేష్ శంకర్ భవన నిర్మాణ కత్తెర



పట్ల శంకర్ వెంకటరత్నమ్మ బిక్షపతి మున్సిపల్ నాయకులు దండు నరసింహ మైసయ్య రాములు సుధాకర్ ఇండస్ట్రీ ఏరియాలో బిక్షపతి కాంతమ్మ భాస్కర్ వివిధ యూనియన్ల నాయకులు, కార్మికులు, సిఐటియు కార్యకర్తలు పాల్గొన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ

## రిటైర్మెంట్ అనేది సహజం వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ

### - కుటుంబానికి సమయాన్ని కేటాయించాలి : జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మే 30(విజన్ ఆంధ్ర ) పోలీస్ విభాగంలో సుదీర్ఘకాలం పాటు కర్తవ్యనిబద్ధతతో సేవలందించి పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ హాజరై రిటైర్డ్ అధికారులను అభినందించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు సేవలు అత్యంత కఠినమైనవని, కుటుంబ సౌకర్యాలను పక్కనబెట్టి సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేయడం పోలీస్ సిబ్బంది ప్రత్యేకత అని పేర్కొన్నారు. అనేక ఒత్తిడులు, సవాళ్ల మధ్య విధులను సమర్థవంతంగా నిర్వహించిన రిటైర్డ్ అధికారుల సేవలు ప్రశంసనీయమని తెలిపారు. పదవీ విరమణ అనంతరం ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కుటుంబ సభ్యులతో మరింత సమయం గడుపుతూ ఆనందకరమైన జీవితం గడపాలని సూచించారు.

సన్మానితులైన అధికారులు :

1. సంధి ప్రతాపరెడ్డి -- ఏఎస్ఐ, డీసీఆర్బీ, భూపాలపల్లి డీపీఓ
2. మదన నాగయ్య -- ఏఎస్ఐ, రేగొండ పోలీస్ స్టేషన్
3. చింత సుధీర్ -- ఏఎస్ఐ, కాటారం పోలీస్ స్టేషన్
4. మాచర్ల వైకుంఠం -- ఏఆర్ హెడ్ కానిస్టేబుల్, హెడ్‌క్వార్టర్స్, భూపాలపల్లి

ఈ సందర్భంగా రిటైర్డ్ అధికారులకు మరియు వారి కుటుంబ సభ్యులకు శాలువాలు కప్పి జ్ఞాపికలు అందజేసి వారి విశిష్ట సేవలను గుర్తించారు.

ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్ఐ రత్నం, వెల్ఫేర్ ఆర్ఐ సంతోష్ కుమార్,రిటైర్డ్ అధికారుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సన్మాన కార్యక్రమం ద్వారా పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బందికి గౌరవం లభించడమే కాకుండా, ప్రస్తుత పోలీస్ సిబ్బందికి కూడా ఇది ప్రేరణగా నిలుస్తుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

# ఘనంగా ఆర్ఐ సురేష్ బాబుకు సన్మానం

శ్రీ సత్యసాయి జిల్లా మే 30 ( విజన్ ఆంధ్ర ): ధర్మవరం పురపాలక సంఘం కార్యాలయంలో ఆర్ఐ గా విధులు నిర్వహిస్తున్న అరిగెరి సురేష్ బాబు దాదాపు 38 సంవత్సరాలు పనిచేసిన కాలమంతా ప్రజలతో మమేకమై వారికి సేవచేస్తూ జవాబుదారు తనంతో పనిచేసి మంచి అధికారిగా గుర్తింపు చెంచుకున్నారు. ఈయన ఈ నెల 31న ఆదివారం పదవీవిరమణ చేస్తున్న నేపథ్యంలో కార్యాలయ అధికారులు సిబ్బంది ఆధ్వర్యములో శనివారం పురపాలక కార్యాలయంలో సురేష్ బాబుకు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేసి ఆయన సేవలను గుర్తు చేస్తూ సురేష్ ను పెద్ద ఎత్తున పూల మాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ ఇంత ప్రమానురాగాలు తో సన్మానించిన బంధుమిత్రులకు శ్రేయోభిలాదులకు కార్యాలయ ఉద్యోగులకు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలన్నారు.అనంతరం సురేష్ బాబు కుటుంబంతో సంతోషంగా జీవితాన్ని గడపాలని తోటి ఉద్యోగులు బంధుమిత్రులు ఆకాంక్షించారు.

**నేడు జరిగే విందుకు తప్పక రండి - ఆర్ఐ సురేష్ బాబు**

ధర్మవరం మే 30 ( విజన్ ఆంధ్ర ): తమను ఇంతగా అభిమానించి ఇంత పెద్ద ఎత్తున తన పదవి విరమణ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలని ఆర్ఐ సురేష్ బాబు అన్నారు. ఈ సందర్భంగా ఎర్రగుంట లోని తమ స్వగృహంలో ఏర్పాటు చేసిన విందుకు తప్పకుండ రావాలని సురేష్ విజ్ఞప్తి చేసారు.

# రైస్ మిల్లర్ల దోపిడీకి వత్తాసు పలుకుతున్న అధికార యంత్రాంగం



( హైదరాబాద్ ) : రైతులు అరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం కొనుగోళ్ల తూకంలో తప్పు, తాలు పేరుతో తరుగును తీస్తూ రైతులను నిట్టనిలువునా దోపిడీకి గురి చేస్తూ రైతులను మోసం చేస్తున్న రైస్ మిల్లర్లపై అధికార యంత్రాంగం ఎలాంటి చర్యలను తీసుకోకుండా వత్తాసు పలుకుతోందనీ తెలంగాణ రైతు ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో క్వింటాలుకు 5 నుంచి 8 కిలోల వరకు తరుగు తీయడం దారుణమనీ, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైస్ మిల్లర్లతో కుమ్మక్కై అన్నదాతలను ఇష్టానుసారంగా దోచుకుంటున్నారని ఆరోపించారు. రైతులకు అన్నివిధాలుగా అండగా ఉంటామని ప్రగల్బాలు పలుకుతున్న అధికార యంత్రాంగం కేవలం ప్రకటనలకే పరిమితమవుతూ చేతల్లో రైస్ మిల్లర్ల దోపిడిని ఏమాత్రం అడ్డుకోకుండా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించకుండా నిమ్మకు నిరీత్తినట్లుగా వ్యవహరిస్తూ రైతుల కష్టాలను, నష్టాలను పట్టించుకోకుండా రైస్ మిల్లర్ల దోపిడీకి వత్తాసు పలకడం విచారకరమనీ శేర్ నర్సారెడ్డి ధ్వజమెత్తారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతుండడముతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ, సకాలంలో గన్ని సంచులను, హమాలీలను, లారీలను సమకూర్చడములో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని పేర్కొన్నారు. అకాల వర్షాలతో తడిసిన వరి ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. వరి ధాన్యం కొనుగోళ్లలో క్వింటాలుకు 5 నుంచి 8 కిలోల వరకు తరుగు పేరిట రైతులను దోపిడీకి గురి చేస్తున్న రైస్ మిల్లర్లపై చర్యలు చేపట్టెందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరా సంబంధాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకొని రైతులకు తగు న్యాయం చేయాలని తెలంగాణ రైతు ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి కోరారు.

# బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి సుగుణవతి బిజెపిలో చేరిక



తిరుపతి : బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల ఇన్చార్జిగా పనిచేస్తున్న సుగుణవతి యాదవ్ బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ సమక్షంలో బిజెపి కండువా కప్పుకున్నారు. బీసీలకు, మహిళలకు సముచిత స్థానం బిజెపిలో లభిస్తుందని, నరేంద్ర మోడీ సమర్ధవంతమైన నాయకత్వం దేశాన్ని ముందుకు నడిపిస్తున్నదని, వికసిత భారత్ లక్ష్యంగా ప్రధాని మోడీకి బాసటగా ప్రజలందరూ నిలవాలని, ముఖ్యంగా బీసీలను పార్టీ వైపు తీసుకురావాలని సామంచి శ్రీనివాస్ అన్నారు. బిజెపి అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని సుగుణవతి తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ కాంట్రాక్టర్ ప్రసాద్ రెడ్డి తదితరులు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్, ఉపాధ్యక్షురాలు ప్రశాంతి రాజు, వేదవతి, బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రామమూర్తి స్వామి స్థలాన్ని కబ్జా నుండి కాపాడండి

## - సనాతన సాధుసంత్ పరిషత్ డిమాండ్



తిరుపతి : తిరుపతి కపిలతీర్థం సమీపం శివజ్యోతినగర్లోని శ్రీ రాజరాజేశ్వరి జ్ఞాన పీఠం నిర్వాహకులు రామమూర్తి స్వామికి చెందిన స్థలాన్ని ఆక్రమించి కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సనాతన సాధు సంత పరిషత్ జాతీయ అధ్యక్షులు త్రిపుర భైరవేశ్వరనందా స్వామి డిమాండ్ చేశారు. శనివారం ఆయన కేంద్ర కమిటీ బృంద సభ్యులతో కలసి తిరుపతి ప్రెస్ క్లబ్లో మీడియాతో మాట్లాడారు. రామమూర్తి స్వామి కొనుగోలు చేసిన సుమారు 100 అంకణాల స్థలం ఆక్రమించి నిర్మాణాలను చేపట్టారనే విషయం తెలుసుకుని ఇటీవల రామమూర్తి స్వామి సంఘటన ప్రాంతానికి చేరుకుని అడ్డుకోవడంతో ఆక్రమణదారులు ఎదురుదాడికి పాల్పడటాన్ని ఖండించారు. రామమూర్తి స్వామికి జరిగిన అన్యాయం, సాదు సంత పరిషత్ కేంద్ర కమిటీ దృష్టికి రావడంతో శనివారం రోజు తిరుపతిలో ధర్మ శంఖారావానికి పిలుపు ఇచ్చామన్నారు. కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్, ఎస్పీలకు పిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. న్యాయం జరగని పక్షంలో తిరుపతిలో పెద్ద ఎత్తున ధర్మ పోరాటానికి దిగుతామని హెచ్చరించారు. అరుణాచలం రుద్రాక్షస్వామి మాట్లాడుతూ తిరుపతిలో ఇలాంటి ఘటన జరగడం దారుణమన్నారు. సాధు సంత భవనం నిర్మించి భక్తులకు సేవల అందించాలనే ఉద్దేశంతో రామమూర్తి స్వామి కొనుగోలు చేసిన స్థలాన్ని ఆక్రమించుకోవడం సిగ్గుచేటన్నారు. ఆక్రమణదారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సనాతన ధర్మం పాటించే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జోక్యం చేసుకుని న్యాయం చేయాలని కోరారు. కాళ భైరవ స్వామి మాట్లాడుతూ కూటమి పేరు చెప్పి భూకబ్జాలకు పాల్పడుతున్నారని దీంతో సామాన్యులకు అన్యాయం జరుగుతోందన్నారు. శ్రీ రాజరాజేశ్వరి జ్ఞాన పీఠం నిర్వాహకులు రామమూర్తి స్వామి మాట్లాడుతూ సొంతంగా కొనుగోలు చేసి, అన్ని డాక్యుమెంట్లు కలిగి వున్న నా స్థలాన్ని కబ్జా చేయడం దారుణమని, స్వామిజీలకు, పీఠాధిపతులకు న్యాయం జరగకపోతే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటన్నారు. ఈ కార్యక్రమంలో సనాతన సాధు సంత్ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు న్యాయవాది మాసి కృష్ణమూర్తి, రానన్నాచార్యులు, ఆరతి మాతాజీ, నరహరస్వామిజి, మౌనస్వామిజి తదితరులు మాట్లాడారు. మొదటగా తిరుపతికి చేరుకున్న స్వామీజీలు, పీఠాధిపతులు ఆర్టీసి బస్టాండ్ నుండి కపిలతీర్థం వరకు శాంతియుతంగా ర్యాలి నిర్వహించారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో చైర్మన్ డా. కె. కేశవరావు అధ్యక్షతన సమావేశం

హైదరాబాద్, మే 30 :: తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం ప్రభుత్వం నియమించిన కమిటీ శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో చైర్మన్ డా. కె. కేశవరావు అధ్యక్షతన సమావేశం అయ్యింది. కమిటీ సభ్యులు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరామ్, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్, మెతే శోభన్ రెడ్డి లు సంబంధిత ఉన్నతాధికారులతో జరిపిన ఈ సమావేశంలో విధి విధానాలు, ఉద్యమకారుల సమాచార సేకరణ తదితర అంశాలపై చర్చించారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం ప్రభుత్వం ఈ నెల 15వ తేదీన +.నా.౯.డీ.679 జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కమిటీ సచివాలయంలో మొదటి సారి నేడు సమావేశమైంది.

జూన్ 4వ తేదీన అన్ని పార్టీల ప్రతినిధులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించి తగు సూచనలు, సలహాలు స్వీకరించాలని కమిటీ నిర్ణయించింది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనాడు ఉద్యమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న వారందరిని గుర్తించి ప్రభుత్వం సముచితంగా గౌరవించాలని ప్రభుత్వ లక్ష్యమని కమిటీ చైర్మన్ డా. కె. కేశవరావు తెలిపారు. అమరవీరుల కుటుంబాలు, తెలంగాణ ఉద్యమం తొలి, మలి దశ లలో క్షేత్రస్థాయిలో ఉద్యమంలో పాల్గొన్న వారి వివరాలు సేకరించి పారదర్శకంగా అర్హుల జాబితా తయారీకి తగు కార్యాచరణ రూపొందించాలని అధికారులను కమిటీ ఆదేశించింది.

ఉద్యమకారుల గుర్తింపు ప్రమాణాలు, జైలు శిక్షలు అనుభవించిన వారు, పలు పోలీస్ కేసుల నమోదు, ఉద్యమంలో పాల్గొన్న మేధావులు, కళాకారులు, రచయితలు, ఉద్యోగులు, జర్నలిస్టులు, అడ్వకేట్ లు, విద్యార్థులు, ఆర్.టీ.సి కార్మికులు, సింగరేణి కార్మికులు, వారందరిని గుర్తించి, సముచితంగా గౌరవించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడం, అలాగే వారి సేవలు, త్యాగాలకు తగిన గౌరవం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కమిటీని ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో విశేష కృషి చేసిన ఉద్యమకారులకు ప్రభుత్వం తరఫున తగిన గౌరవం, గుర్తింపు అందేలా సిఫార్సులు చేయాలని కమిటీ నిర్ణయించింది. తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని, సమాచార సేకరణలో ఎటువంటి విమర్శలకు తావు లేకుండా ఉద్యమంలో పాల్గొన్న వారందరిని గుర్తించి సముచితంగా గౌరవించాలని ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సిక్తా పట్నాయక్, హోం శాఖ ముఖ్యకార్యదర్శి శిఖా గోయల్, జి.ఎ.డి కార్యదర్శి రఘునందన్ రావు, జి.ఎ.డి ప్రోటోకాల్ డైరెక్టర్ హరీష్, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ నర్సింహా రెడ్డి, న్యాయ శాఖ కార్యదర్శి పాపి రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న చెంత కరీంనగర్ నూతన డీఆర్వో జె. స్వామి ప్రత్యేక పూజలు

మల్యాల, మే 30 (విజన్ ఆంధ్ర): జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని కరీంనగర్ జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో)గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జె. స్వామి శనివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా ఆలయానికి చేరుకున్న ఆయనకు దేవస్థాన అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. దర్శనానంతరం ఆలయ స్థానాచారి కపిందర్ వేదోక్త మంత్రోచ్చారణలతో ఆశీర్వచనం చేసి శేషవస్త్రం కప్పి, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో టెంపుల్ సూపరెండెంట్ ఉపాధ్యాయుల చంద్ర శేఖర్ టెంపుల్ ఇన్స్పెక్టర్ తూము శ్రీనివాస్ అర్చకులు శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఫోటో, వీడియోగ్రాఫర్ల సంఘానికి స్థలం కేటాయించాలి

**- ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన సంఘం సభ్యులు**

చేవెళ్ల, మే 30 (విజన్ ఆంధ్ర): ఫోటో, వీడియోగ్రాఫర్ల సంఘం అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శనివారం చేవెళ్ల మండల ఫోటో, వీడియోగ్రాఫర్ల సంఘం సభ్యులు ఎమ్మెల్యే కాలే యాదయ్య, మున్సిపాలిటీ చైర్పర్సన్ దేవర సమతా వెంకటరెడ్డి, మున్సిపల్ కమిషనర్ యాదగిరి, మండల తహసీల్దార్‌ను కలిసి సంఘ కార్యక్రమాల నిర్వహణ కోసం స్థలం కేటాయించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు తమ సమస్యలను వివరించి, సంఘానికి శాశ్వత స్థలం అవసరమని తెలిపారు. తమ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోవాలని ప్రజాప్రతినిధులు, అధికారులను కోరారు. వినతిపై ఎమ్మెల్యే కాలే యాదయ్య సానుకూలంగా స్పందిస్తూ సంఘ అభ్యున్నతికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే సంబంధిత అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్లు మద్దెల శ్రీనివాస్, గోపాల్ రెడ్డి, కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ గౌడ్, పడాల ప్రభాకర్, రవీందర్ రెడ్డి కర్నే శివప్రసాద్, చందు, చేవెళ్ళ మండల ఫోటో, వీడియో గ్రాఫర్ల సంఘం అధ్యక్షులు కిషన్ కోఫ్లీ, సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు శివ శంకర్, సీనియర్ ఫోటో గ్రాఫర్ కుర్వ పాండు, మసీయొద్దీన్ (చోటు), శ్రీనివాస్, మల్లేష్, వెంకటేష్, మహేందర్, అశోక్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది : దేవర సమత వెంకట్ రెడ్డి

**- ఎర్రవల్లిలో మహిళలకు ఇందిరమ్మ చీరలు అందజేత**

చేవెళ్ల, మే 30 విజన్ ఆంధ్ర): సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నాం అని మున్సిపల్ చైర్పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ 3వ వార్డు దేవుని ఎర్రవల్లిలో శనివారం నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఆమెతో పాటు 3వ వార్డు కౌన్సిలర్ మీనాక్షి సత్యనారాయణ మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా దేవర సమత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... మహిళల సంక్షేమానికి దోహదపడే పథకాలు సమాజాభివృద్ధికి తోడ్పడతాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సామ మాణిక్య రెడ్డి, విఠల్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఈశ్వర్ జీ, ఎదిరే రాములు, రామకృష్ణ, హరిజన్ యాదయ్య, కరికే రవి, మంగలి నర్సింలు, బేగరి యాదయ్య, ప్రభు, చీర రమేష్, అంగరెల్లి రాజు, గడ్డమీది శ్రీనివాస్, సేరి సుభాష్ రెడ్డి, సాలే శంకరయ్య, కంకంటి రాణాప్రతాఫ్, ఎదిరే మహిపాల్, మహిళలు పాల్గొన్నారు.



## దాసరి సమాధి అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం : ఎమ్మెల్యే కాలే యాదయ్య

**- దాసరి వంటి గొప్ప వ్యక్తుల స్మారకాలను కాపాడుకోవాలి : మంచు మనోజ్**

చేవెళ్ల, మే 30 (విజన్ ఆంధ్ర): దాసరి నారాయణరావు స్మారక స్థలాన్ని పరిరక్షించి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాం అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తెలిపారు. కేంద్ర మాజీ మంత్రి, దివంగత సినీ ప్రముఖుడు దాసరి నారాయణరావు సమాధి శిథిలావస్థకు చేరిన విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న సినీ నటుడు మంచు మనోజ్ శనివారం చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం తొల్కట్ట సమీపంలోని సమాధి వద్దకు చేరుకుని క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టారు. విషయం తెలుసుకున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా మనోజ్‌తో కలిసి సమాధి పరిసరాల నిర్వహణపై చర్చించారు. దాసరి స్మారక స్థలాన్ని త్వరలో శుభ్రపరచించి అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. దాసరి నారాయణరావు తెలుగు సినీ రంగానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంచు మనోజ్ మాట్లాడుతూ... దాసరి నారాయణరావు వంటి మహానుభావుల స్మారక స్థలాలను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. సమాధి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి భావితరాలకు వారి సేవలను చాటిచెప్పే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మంగలి యాదగిరి, స్థానిక నాయకులు పడాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీబీఎస్ఈ చేసిన తప్పుకు వేదాంత్ అనే విద్యార్థినిని పాకిస్తానీ అంటారా?

**- బిజెపి పార్టీకి అలవాటుగా మారింది!!**

**బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 30 సీబీఎస్ఈ పరీక్ష నిర్వహించడంలో మోడీ ప్రభుత్వం విఫలమయ్యారని పదిహేడు లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అయోమయంగా ఉందని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ఆరోపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొన్నటికీ మొన్న నీట్ పరీక్ష నిర్వహించడంలో విఫలమైన మోడీ ప్రభుత్వం, నీట్ పరీక్ష రాసిన 22 లక్షల విద్యార్థుల జీవితాలను అయోమయానికి గురి చేసిన సంఘటన మరువకముందే మళ్లీ కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్, ఇంటర్మీడియట్ పరీక్ష పేపర్లు ఒకరికొకరికి తారుమారై ఫలితాలలో మెరిట్ విద్యార్థులు ఫెయిల్ కావడం, తక్కువ మార్కులు రావడం, కొందరి విద్యార్థులకు ఊహించిన దానికంటే ఎక్కువ మార్కులు రావడం కలకలం రేపిందన్నారు.ఇట్టి ఆన్లైన్ పేపర్ల రీవాల్యుయేషన్ కొరకు నాలుగు లక్షల మంది విద్యార్థులు రివాల్యుయేషన్ కి తమ వ్రాసిన మార్కుల పేపర్లు ఇవ్వాలని ఆన్లైన్ ఫీజు కూడా చెల్లించడం జరిగిందన్నారు.ఇంత జరుగుతున్న మోడీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని,ఢిల్లీకి చెందిన 12వ తరగతి విద్యార్థి వేదాంత్ తను రాసిన జవాబు పేపర్ సీబీఎస్ఈ నిర్వహించే బోర్డ్ కు ఆన్లైన్ స్క్రీన్ మీద నా జవాబు పత్రాలు చూపించాలని కోరితే వేరే పేపర్ అట్టి విద్యార్థికి పంపించడం జరిగిందన్నారు.ఇట్టి పేపర్ ను ట్విట్టర్ ఖాతాలో నా పేపర్ మారిందని పోస్ట్ పెట్టి నాకు న్యాయం



చేయాలని కోరడం జరిగిందన్నారు.ఇట్టి పోస్ట్ కు సంబంధించి బిజెపి పార్టీ కార్యకర్తలు నువ్వు పాకిస్తాన్ వాడు అంటూ ఆ 17 ఏళ్ల విద్యార్థిని ట్రోలింగ్ తో చాలా వేధింపులకు గురి చేశారని ఆరోపించారు.చివరికి పరీక్ష నిర్వహించే అధికారులు తప్పు జరిగిందని ప్రకటించారని,బిజెపి పార్టీ కార్యకర్తలు, పరీక్ష నిర్వహించే అధికారులు కనీసం ఆ విద్యార్థికి క్షమాపణలు కూడా చెప్పలేదన్నారు.ఇంత జరిగిన బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకపోవడం ఈ సంఘటన మోడీ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని, విద్యార్థులకు అండగా ఉంటామని బీఎస్పీ పార్టీ పక్షాన తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వేల్పుల రాజు, ఎలగందుల శంకర్, దేగల వెంకటేష్, దుంద్ర రాంబాబు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ వ్యవస్థలో స్టాండర్డైజ్డ్ విధానాల అమలుకు అందరూ కృషి చేయాలి : డీజీపీ

రాష్ట్ర పోలీస్ శాఖలో సమర్థవంతమైన, పారదర్శకమైన మరియు ప్రజా అనుకూలమైన సేవలను అందించేందుకు స్టాండర్డైజ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (సాప్) అమలుకు ప్రతి అధికారి ప్రత్యేక శ్రద్ధ వహించాలని లరాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ సి.వి. ఆనంద్, ఐ.పి.ఎస్. సూచించారు.

నేడు రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్పీలు , పోలీస్ కమిషనర్లు మరియు ఇతర ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన డీజీపీ, పోలీస్ శాఖ పనితీరును మరింత మెరుగుపరిచే అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. పోలీస్ స్టేషన్లలో ప్రజలకు అందిస్తున్న సేవలు, ఫిర్యాదుల స్వీకరణ, కేసుల నమోదు, దర్యాప్తు ప్రక్రియ, బాధితులకు సహాయం, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాలలో ఏకరీతి విధానాలు పాటించాలని ఆదేశించారు.

ప్రజల ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసులను వేగవంతంగా దర్యాప్తు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు సైబర్ నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలన, అక్రమ కార్యకలాపాల అరికట్టడం, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.

అదేవిధంగా పోలీస్ స్టేషన్లలో రికార్డుల నిర్వహణ, సిబ్బంది క్రమశిక్షణ, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం, విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడం వంటి అంశాలపై మార్గనిర్దేశం చేశారు. ప్రజల విశ్వాసాన్ని పెంపొందించే విధంగా పారదర్శకంగా విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు.

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ మరియు ప్రజలకు నాణ్యమైన పోలీస్ సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్లో నిజామాబాద్ జిల్లా నుండి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి సాయి చైతన్య, ఐపీఎస్., , అదనపు డీసీపీ అడ్మిన్ శ్రీ ఎన్. శుభం ప్రకాష్ , నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ , ట్రాఫిక్ సి.టి.సి ఏసీపి లు శ్రీ ప్రకాష్ , శ్రీ వెంకటేశ్వర్ రెడ్డి , శ్రీ శ్రీనివాస్ , శ్రీ మస్తాన్ అలీ , రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి , మల్లేష్, సి. సి. ఆర్. బి ఇన్స్పెక్టర్ శ్రీ అంజయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# మళ్లీ మొదలైన ఇసుక దోపిడీ

బూర్గంపాడు మండల ప్రతినిధి మే 30 ( విజన్ ఆంధ్ర ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మేజర్ గ్రామ పంచాయతీ సారపాకైన సుందరయ్య నగర్ ఇసుక ర్యాంపు మొదలుపెట్టారు ఉదయమైనా అధికారులు పట్టించుకోవట్లేదు పగలు రాత్రి తేడా లేకుండా తోలుతున్నారు. మాకు అడ్డు అదుపు లేదంటున్న ఇసుక మాఫియా మళ్లీ మొదలైన ఇసుక దోపిడీ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న ఘరానా దొంగలు రాత్రి అయితే చాలుట్రాక్టర్లతో తీసుకొని తోడేస్తున్న తోడేళ్లుఅయినా మొద్దు నిద్ర వీడని ప్రభుత్వ అధికారులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామపంచాయతీ నందు గత కొంతకాలంగా నిశ్శబ్దంగా ఉన్న నిన్న రాత్రి నుండి గ్రామానికి అతి సమీపంలో ఉన్న గోదావరి గర్భం నుండి కొందరు బడా బాబులు, వారితో జత కలిసిన దుండగులు యదేచ్చగా రాత్రి ఇసుకను తమ ట్రాక్టర్లతో, జెసిబిల సహాయంతో హరిస్తూ తన ప్రభుత్వ ఖజానాను లూటీ చేస్తున్నారు. ఇది ప్రభుత్వ ఖజానాకు మాత్రమే నష్టం కాదు, భవిష్యత్తులో గోదావరి వరదలతో ఉగ్రరూపం దాల్చితే మొట్టమొదటిగా మునిగే ప్రాంతం మన సారపాక పరిసర ప్రాంతాలు. ఇలాంటి చీడపురుగులు రాత్రులు ఏదేక్షగా తిరుగుతూ వీరు దోచుకుంటుంది ప్రభుత్వ సంపద మాత్రమే కాదు కనపడని విపత్తుతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు రానున్న వర్షాకాలంలో గోదావరి వరదలతో పోటెత్తితే ఆ ఉగ్రరూపానికి బలి ఏది మొట్టమొదటిగా సారపాక పరిశ్రమ ప్రాంతాలు. ఈ దుండగులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.

# ఘనంగా దుదిల్ల శ్రీధర్ బాబు జన్మదినం వేడుకలు

ముత్తారం,మే 30(విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు,శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు శనివారం ఘనంగా నిర్వహించారు.మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి కేక్ కట్ చేశారు.అనంతరం ప్రజలకు,బాటసారులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి,అక్కడ చికిత్స పొందుతున్న రోగులకు పండ్లను పంపిణీ చేసి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం,మండల అధ్యక్షుడు దొడ్ల బాలాజీ,మాజీ జెడ్పిటిసి జగన్మోహన్ రావు,పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజయ్య,డైరెక్టర్ బుచ్చం రావు,మండల మహిళా అధ్యక్షురాలు గోవిందుల పద్మ, మండల నాయకులు సీనియర్ నాయకులు యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు ఉపాధి, వేతన భరోసా కల్పించాలి : అల్లి దేవేందర్

చేవెళ్ల, మే 30 (విజన్ ఆంధ్ర) : ఉపాధి హామీ కార్మికులకు ఉపాధి, వేతన భరోసా కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. శనివారం చేవెళ్ల మండలంలోని కౌకుంట్ల గ్రామంలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కార్మికులను వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకుడు రాజు ఆధ్వర్యంలో సందర్శించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అల్లి దేవేందర్ మాట్లాడుతూ... ఉపాధి హామీ పథకం కింద సంవత్సరానికి 200 రోజుల పని కల్పించి రోజుకు రూ.600 వేతనం చెల్లించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన ఆన్‌లైన్ విధానం, ఫోటో నమోదు ప్రక్రియ కారణంగా సర్వర్ సమస్యలు తలెత్తి కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. దీంతో పనులకు హాజరయ్యే వారి సంఖ్య తగ్గుతోందన్నారు. గతంలో అమలులో ఉన్న విధానాన్ని కొనసాగించి పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధి హామీ కార్మికులు, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మహిళా వారోత్సవాల్లో

# -స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాలు పంపిణీ

వెంకటాపురం మే30 (విజన్ ఆంధ్ర ) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సెర్ప్ డిఆర్డిఏ ద్వారా స్వయం సహాయక సంఘాలకు ఋణ మేళా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వెంకటాపురం శాఖ 29 మహిళా సంఘాలకు 2 కోట్ల 48 లక్షలు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెంకటాపురం శాఖ 18 మహిళా సంఘాలకు ఒక కోటి ఐదు లక్షల రూపాయలు బ్యాంకు రుణాలు పంపిణీ చేశారు. ఎంపీడిఓ, బ్యాంకు మేనేజర్లు, ఎపీఎం మాట్లాడుతూ మహిళా సంఘాలు తీసుకున్న రుణాలు జీవనోపాధుల పెంపుదలకు వాడుకొని, సక్రమమైన యూనిట్లు నెలకొల్పి ఆదాయం పెంచుకొని నెలవారి సక్రమంగా రుణాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జుమ్మిలాల్, ఏపీఎం అప్పారావు, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ తాటి సరస్వతి,తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రత్నాకర్ , స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ నిమ్మ బుచ్చయ్య , సీసీలు శంకరమ్మ, వెంకట నరసయ్య, సమ్మయ్య, ఎంఎంఎస్ కోశాధికారి పూనెం ఉషారాణి, మండల సమాఖ్య సిబ్బంది స్వప్న, సతీష్, గ్రామ సమాఖ్యల వివోఏ లు, గ్రామ సమాఖ్య ప్రతినిధులు,



మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

– ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మహిళా వారోత్సవాల సందర్భంగా ఈ నెల 25 నుండి 30 వరకు జరుగుతున్న క్రమంలో ఈరోజు చివరి రోజు షెడ్యూల్ ప్రకారం మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో ఉన్న గ్రామ సమాఖ్య లలో గ్రామాలలో మహిళా సంఘ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘ సభ్యులకు ఇచ్చే సంక్షేమ పథకాలు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, కోటి మంది మహిళలకు కోటి చీరలు, ప్రతి మండలానికి బస్సు,అమ్మకు అక్షరమాల, మహిళా ఉన్నతి – తెలంగాణ ప్రగతి గురించి ఫ్లకార్డులు ప్రదర్శించి ర్యాలీ నిర్వహించారు.

# వరి కొయ్యకాలు కాల్చడంపై అవగాహన కల్పించిన AEO శ్రీలత

అక్కన్నపేట మే 30 విజన్ ఆంధ్ర అక్కన్నపేట మండలం రామవరం క్లస్టర్ పరిధిలోని హతిరం తండా గ్రామంలో వరి కొయ్యకాలను కాల్చడం వల్ల కలిగే నష్టాలపై వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీలత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.వరి కోత తర్వాత మిగిలిన కొయ్యాకాలను పొలంలోనే కాల్చడం వల్ల భూసారం నశిస్తుందని ,నేలలో ఉండే వానపాములు,బ్యాక్టీరియా,శిలీంధ్రాలు లాంటి ఉపయోగకరమైన సూక్ష్మజీవులు వేడికి చనిపోతాయని, నేలలోని సేంద్రియ పదార్థం తగ్గి నేల గుళ్ల దనం పోతుందని తెలిపారు. అంతే కాకుండా పంట వ్యర్థాలు కాల్చడం వల్ల జూ2,కార్బన్ మోనాక్సైడ్,మీథేన్,వంటి విష వాయువులు గాలిలోకి చేరి, అవి మనం పీల్చడం వల్ల శ్వాస కోశ వ్యాధులు పెరుగుతాయని తెలిపారు.పంట అవశేషాల నిర్వాహణకు రైతులు ప్రత్యామ్నాయ పద్ధతులను పాటించాలని సూచించారు. రోటవేటర్,యంత్రాల సహాయంతో భూమిలోనే కలియదున్నాలన్నారు.పంట అవశేషాలు కుళ్ళడానికి వేస్ట్ డికంపోజర్ లేదా సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ వినియోగించాలని తెలిపారు.పర్యావరణ



పరిరక్షణ చట్టం,రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ 27 ప్రకారం పంట అవశేషాలను బహిరంగ కాల్చడం నిషేధమని తెలిపారు.పంట అవశేషాలు కాల్చినట్లైతే 5000/– వరకు జరిమానా అమల్లో ఉన్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మి–సోమ ఉప సర్పంచ్ వినోద్, శ్రీరామ్ తండా సర్పంచ్ వెంకటేష్,పంచాయితీ కార్యదర్శి సంపత్,వార్డు సభ్యులు,రైతులు పాల్గొన్నారు.

# చిన్నారి పాపకు అండగా గల్ఫ్ స్వచ్ఛందా సేవ పౌండేషన్

జన్నారం, మే 30 (విజన్ ఆంధ్ర) : చిన్నారి పాపకు ధర్మారం గ్రామ గల్ఫ్ స్వచ్ఛంద సేవ ఫౌండేషన్ అండగా నిలిచింది. జన్నారం మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన నెమలికొండ ప్రమీల ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఆమెకు ఒక బిడ్డ వుండి చిన్నతనంలోనే తల్లిని కోల్పోవడంతో ఆ చిన్నారికి సహకారంగా నిలిచేందుకు గల్ఫ్ స్వచ్ఛందా సేవా పౌండేషన్– ధర్మారం ఆధ్వర్యంలో విరాళా లు సేకరించి సుకన్య సమృద్ధి యోజన పథకంలో ఆ చిన్నారి పేరు మీద 29 వేల రూపాయలను డిపాజిట్ చేయడానికి శనివారంరోజున కమిటీ సభ్యులు అందరి సమక్షంలో ఆమె కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో



గల్ఫ్ అసోసియేషన్ వ్యవస్థాపకులు మగ్గిడి తిరుపతి, కట్కూరి లచ్చన్న గుమ్ముల లింగేశ్వర్, చిట్యాల శేఖర్, తడ్కపెల్లి తిరుపతి,చిట్యాల శ్రీనివాస్, తడ్కపెల్లి రాములు, అసది గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ రెడ్డి ఎడబోయిన రిటైర్డ్ ఒకేషనల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు

అక్కన్నపేట మే 29 విజన్ ఆంధ్ర రాష్ట్రంలో మెజార్టీ సంఖ్యలో ఉన్న సిపిఎస్ ఉద్యోగులు అంటే ప్రభుత్వ ఉన్నతాధికారులకు ఎందుకు అంత చిన్న చూపు ఉద్యోగుల ఆరోగ్య పథకం ఈ హెచ్ ఎస్ కోసం రూపొందించిన ప్రొఫార్మాను గమనిస్తే ఈ విషయం స్పష్టం అవుతుంది ఇందులో రిటైర్డ్ ఎజాం ఉద్యోగ ఉపాధ్యాయుల ప్రస్తావనే లేకుండా చేయడం ముమ్మాటికి అన్యాయం ఓ పి ఎస్ రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ పేమెంట్ ఆర్డర్ జూజూశీ నంబర్ ఉంటుంది కాబట్టి వారికి ఏ ఇబ్బంది లేదు కానీ సిపిఎస్ రిటైర్డ్ సిబ్బందికి జూజూశీ నంబర్ ఉండదు ఆ నంబర్ లేకపోవడంతో సిపిఎస్ రిటైర్డ్ ఉద్యోగ ఉపాధ్యాయుల కు ఈ హెచ్ ఎస్ దరఖాస్తు చేసుకునే వీలు లేకుండా పోయింది ఒకవేళ దరఖాస్తు పెట్టిన ట్రెజరరిఅధికారులు వాటిని తిరస్కరించడం జరుగుతుంది దీనివల్ల వైద్య సహాయం అందక విశ్రాంత ఉపాధ్యాయులు ఉద్యోగులు వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడే ప్రమాదం ఉంది కాబట్టి రాష్ట్రంలో ఉన్న రెండున్నర లక్షల మంది సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయుల ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకోవాలి అధికారులు ఇప్పటికైనా స్పందించి సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించాలని వారిని ఇ హెచ్ ఎస్ పరిధిలోకి తీసుకువచ్చేందుకు ప్రొఫార్మాలో మార్పులు చేయాలి జెఏసీ నాయకులు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి సిపిఎస్ ఉద్యోగులకు న్యాయం జరిగేలా చూడాలి

# కొయ్యూరులో కూలీల మధ్య మంత్రి శ్రీధర్ బాబు బర్త్‌డే వేడుకలు

### ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ, స్వీట్ల పంపిణీ చేసిన ఉపసర్పంచ్ లాకావత్ సవేందర్

మల్హర్, మే 30 విజన్ ఆంధ్ర : మండలంలోని కొయ్యూరు గ్రామంలో రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఉప సర్పంచ్ ఫోరమ్ మండల అధ్యక్షుడు లాకావత్ సవేందర్ ఆధ్వర్యంలో నాయకులు ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి, వారి సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సవేందర్ మాట్లాడుతూ.. మంత్రి శ్రీధర్ బాబు ఆయురారోగ్యాలతో వర్ధిల్లి, భవిష్యత్తులో కేంద్ర, రాష్ట్ర రాజకీయాల్లో కూడా కీలక పాత్ర పోషించాలని మంథని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లాకావత్ లక్ష్మి-తిరుపతి, ఏళ్ల మధుసూదన్, పంతకాని శేషివర్ధన్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన రైతులు

పిచేడ్ మే 30 విజన్ ఆంధ్ర: మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండలం పరిధిలోని అజ్జమర్రి గ్రామ రైతులు చిలిపిచేడ్ మండల పరిధిలోని మెదక్ సంగారెడ్డి జిల్లాల ప్రధాన రహదారి పై చండూర్ ఎక్స్ రోడ్ వద్ద ధర్నా రాస్తారోకో నిర్వహించారు. గత 15 రోజులుగా గ్రామంలో లారీలు రాక ధాన్యం కొనుగోలు ఎక్కడికి అక్కడ ఆగిపోవడంతో ఆందోళన చెంది ట్రాక్టర్ లు కట్టుకొని గ్రామంలోని రైతులంతా రోడ్డుపైకి వచ్చి ధర్నా చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయాలని గ్రామంలో కనీసం 40 శాతం వరకు కూడా ధాన్యం కొనుగోలు చేయలేదని వర్షాకాలం వస్తుందని అకాలవర్షాలతో వరి కుప్పలు తడిసి ధాన్యం మొలకెత్తుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా స్పందించిన పోలీసు యంత్రాంగం రైతుల వద్దకు వచ్చి ఇంచార్జ్ తాసిల్దార్ తో, జిల్లా అధికారులతో రైతులకు ఫోన్ చేసి మాట్లాడించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ త్వరగా తమ ధాన్యం కొనుగోలు చేయకుంటే మరోమారు పెద్ద ఎత్తున రాస్తారోకో చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు వీరస్వామి సత్యం కృష్ణ సయ్యద్ హుస్సేన్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం ఆవిర్భావ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు

### రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దిగొండ కాంతారావు



మంగపేట మే 30 (విజన్ ఆంధ్ర) రిపోర్టర్ తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రినెం.1033/77 ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకుందని దానిని పురస్కరించుకొని గ్రామాలలో కూడా అంబేద్కర్ యువజన సంఘం ఆవిర్భావ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు 21 సెప్టెంబర్ 1977 న సంఘం ఆవిర్భవించడం జరిగిందని నాటి నుండి నేటి వరకు 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల వేడుకలను సంఘం వ్యవస్థాపకులు జె బి రాజు రాష్ట్ర అధ్యక్షులు సి హెచ్ ఐవిలయ్య అధ్వర్యములో ఘనంగా జరపాలని పిలుపునిచ్చారు. గ్రామాలలో కూడా అంబేద్కర్ యువజన సంఘాలను బలోపేతం చేయాలని చెప్పారు సెప్టెంబర్ 21న హైదరాబాదులో జరిగే ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు గ్రామ మండల జిల్లాల నుండి అధిక సంఖ్యలో కుల మతాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులాల వారు అంబేద్కర్ వాదులు మేధావులు శ్రేయోభిలాషులు వివిధ సంఘాల రాజకీయ పార్టీల నాయకులు అధిక సంఖ్యలో హాజరై గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. అలాగే గ్రామ, మండల, జిల్లాలో కూడ ఆవిర్భావ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ఆర్గ నైజింగ్ కార్యదర్శి దిగొండ కాంతారావు తెలిపారు.

# వెంకటాపురం మండలం లో 2 ప్రైమరీ పాఠశాలల మంజూరు - మండల విద్యాశాఖాధికారి జీవివి సత్యనారాయణ

వెంకటాపురం, మే 30,( విజన్ ఆంధ్ర ) ములుగు జిల్లా ,వెంకటాపురం మండలానికి 2026-27 విద్యా సంవత్సరానికి రెండు పూర్వ ప్రాథమిక పాఠశాలలు మంజూరైనట్లు మండల విద్యాశాఖాధికారి జీవివి సత్యనారాయణ తెలిపారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో వెంకటాపురం, పాత్రాపు రం గ్రామాల్లో ఈ పాఠశాలలు ప్రారంభం కానున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నర్సరీ, ఎల్ కేజీ, యూకేజీ విద్యను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా చిన్నారులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమన్నారు. మూడు, నాలుగు సంవత్సరాల వయస్సు గల పిల్లలు ఈ పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో చేరవచ్చని తెలిపారు. ఇప్పటికే ఎదిరా, బెస్తగూడెం గ్రామాల్లో ఇలాంటి పాఠశాలలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కొత్తగా రెండు పాఠశాలలు మంజూరు కావడంతో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తుండగా, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ జి వి వి సత్యనారాయణ తెలియజేశారు .

# మొయినాబాద్ లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి : ఎస్ఎఫ్ఐ నాయకులు చరణ్ గౌడ్



చేవెళ్ల, మే 30 (విజన్ ఆంధ్ర): ప్రభుత్వ జూనియర్ కళాశాల లేక విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కార్యదర్శి చరణ్ గౌడ్ అన్నారు. శనివారం ఆయన 'విజన్ ఆంధ్ర' తో మాట్లాడుతూ... మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడంతో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ప్రైవేట్ కళాశాలలను ఆశ్రయించాల్సి వస్తోందన్నారు. అధిక ఫీజుల భారం కారణంగా పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని తెలిపారు. విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడంతో సమయం, ఖర్చు పెరుగుతున్నాయని అన్నారు. వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసి విద్యా హక్కును పరిరక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# ఆదిలాబాద్ జిల్లాలో సామాజిక న్యాయం పేరుతో మాదిగల గొంతు కోస్తున్న కాంగ్రెస్ పార్టీ

ఉట్నూర్, మే 30, (విజన్ ఆంధ్ర) : ఈరోజు ఉట్నూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కో ఇన్చార్జి ఇందారపు అఖిల్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ మాట్లాడుతు ఆదిలాబాద్ జిల్లాలో దళితుల జనాభా మెజార్టీ జనాభా కలిగిన మాదిగలను కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా ఎదగకుండా గొంతు కోస్తూ ఒకవైపు బూటకపు మాటలతో సామాజిక న్యాయం పాటిస్తున్నామని ఏఐసీసీ, పిసిసి ఆదేశాలు మేరకే నియామకాలు అంటూ చెబుతున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.

ఇటీవల జిల్లా కమిటీలో అరవై మందిని నియమిస్తే అందులో మాదిగలకు ఎనిమిది మందికి ఇవ్వాల్సి ఉండగా కేవలం నలుగురికి మాత్రమే ఇచ్చి గొప్పలు చెబుతున్నారు. 21 మండల అధ్యక్ష పదవుల్లో ఒక్కరికి కూడా ఇవ్వలేదు. నామినేటెడ్ పదవులు అయినా ఏఎంసీ చైర్మన్ లతో పాటు, ఎస్సీ సెల్ విభాగాలలో కూడా ఒక్కరికి కూడా అవకాశం కల్పించకుండా ఉద్దేశపూర్వకంగానే మాదిగ జాతిపై వివక్షతతో అన్యాయం చేస్తున్నారు. ఇదేవిధంగా జిల్లాలో ప్రభుత్వ అన్ని సంక్షేమ పథకాలలో కూడా మాదిగలకు తీరని అన్యాయం చేస్తున్నారని అనడానికి ఈ నియామకాలే నిదర్శనం. మాదిగ జాతిని రాజకీయంగా



దూరం పెట్టి అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ రాబోవు రోజుల్లో రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిస్తున్నాం. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూన్ 1న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వస్తున్నందున జిల్లాలో మాదిగలకు జరుగుతున్న అన్యాయంపై స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. కాంగ్రెస్ పార్టీ జిల్లాలో మాదిగలకు ప్రాధాన్యత కల్పించేంతవరకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో మా నిరసన, పోరాటాలు కొనసాగిస్తూనే ఉంటామని జిల్లా కాంగ్రెస్ నాయకులకు హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్సీ, ఎంఎస్పి రాష్ట్ర కార్యదర్శి కాంబ్లీ బాలాజీ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి పెళ్లి నవీన్, ఉప్పులేటి శ్రీను, బిరుదుల అభిషేక్, పోడేటి రాజన్న, కళ్యాణ్, అందారే బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# నేడు హైదరాబాద్ లో జరిగే ఉద్యమకారుల ఫోరం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-రేగొండ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు పత్తి బుచ్చిరెడ్డి.**



భూపాలపల్లి జిల్లా, రేగొండ,మే30( విజన్ ఆంధ్ర ):తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నేడు ( 31)న హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో కే కేశవరావు కమిటీ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రేగొండ మండల శాఖ అధ్యక్షులు పత్తి బుచ్చి రెడ్డి తెలంగాణ ఉద్యమకారులకు విజ్ఞప్తి చేశారు. రేగొండ మండలంలో ఉన్న తెలంగాణ ఉద్యమకారులు ఈ సమావేశానికి విచ్చేసి విజయవంతం చేయవలసిందిగా అధ్యక్షులు బుచ్చిరెడ్డి పేరుపేరునా ఉద్యమకారులను కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కే కేశవరావు కమిటీ రాష్ట్రంలోని ప్రతి జిల్లా, ప్రతి మండలాన్ని పర్యటించి నిజమైన ఉద్యమకారులను గుర్తించాలని,తెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంతో ఆర్థికంగా, ఆరోగ్యపరంగా నష్టపోయిన ఉద్యమకారులను గుర్తించాలన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని ,తెలంగాణ స్వాతంత్ర సమరయోధులుగా గుర్తించి నెలకు రు 25 వేల రూపాయల పెన్షన్ మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, అలాగే ప్రతి ఉద్యమకారునికి హెల్త్ కార్డులతో పాటు ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత కల్పించాలన్నారు. ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, నామినేటెడ్ పదవులలో తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యత కల్పించాలని బుచ్చిరెడ్డి కోరారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్నందున, ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రేగొండ మండల శాఖ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, కే కేశవరావు కమిటీకి విజ్ఞప్తి చేయనున్న దృష్ట్యా ఉద్యమకారులు ఈ సమావేశానికి హాజరు కావాలని బుచ్చిరెడ్డి ఫోన్ల ద్వారా సమాచారం అందించి కోరినట్లు తెలిపారు.

# కైండ్స్ ఇనిషియేటివ్ ఫౌండేషన్ ఆవిర్భావం

**- తబిత ఆశ్రమం పిల్లలకు ఉచిత స్కూల్ కిట్ల పంపిణీ**



వేములవాడ ఆర్ సి మే 30 (విజన్ ఆంధ్ర): సామాజిక సేవా లక్ష్యంతో ప్రారంభమైన కైండ్స్ ఇనిషియేటివ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తబిత అనాథ ఆశ్రమం పిల్లలకు ఉచిత స్కూల్ కిట్ల పంపిణీ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆశ్రమంలోని చిన్నారులకు విద్యా సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామగుండం ప్రాజెక్ట్ సీడీపీఓ అలేఖ్య పటేల్ పిల్లలకు స్కూల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సమాజంలో వెనుకబడిన పిల్లల విద్యాభివృద్ధికి తోడ్పడే ఉద్దేశంతో కైండ్స్ ఇనిషియేటివ్ ఫౌండేషన్ చేపట్టిన సేవా కార్యక్రమం అభినందనీయమన్నారు. అనాథ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు దోహదపడే ఇటువంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న దయానంద్ గాంధీ మాట్లాడుతూ, తబిత ఆశ్రమంలో ఇలాంటి సేవా కార్యక్రమం నిర్వహించడం శుభపరిణామమని పేర్కొన్నారు. కైండ్స్ ఇనిషియేటివ్ ఫౌండేషన్ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షిస్తూ సంస్థ ప్రతినిధులను అభినందించారు. నంది మేడారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ మాట్లాడుతూ, అనాథ పిల్లల మధ్య విద్యా ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహించడం మంచి ఆలోచన అని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. కైండ్స్ ఇనిషియేటివ్ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి వారి విద్యాభ్యాసానికి తోడ్పడాలనే లక్ష్యంతో సుమారు పదివేల రూపాయల విలువ గల నాణ్యమైన నోట్‌బుక్స్, స్టేషనరీ సామగ్రి, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో విద్య, ఆరోగ్యం, సామాజిక సేవా రంగాల్లో మరిన్ని వినూత్న కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కైండ్స్ ఇనిషియేటివ్ ఫౌండేషన్ డైరెక్టర్లు సుంచురి రాజశేఖర్, మిట్టపల్లి లిటిల్, గుంటి రవికుమార్, గజ్జల ప్రవీణ్, ఆశ్రమ నిర్వాహకులు వీరేంద్ర నాయక్‌తో పాటు ఆశ్రమంలోని చిన్నారులు పాల్గొన్నారు.

# కడెం మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడిని పరామర్శించిన జాన్సన్ నాయక్

కడెం, మే 30, విజన్ ఆంధ్ర : కడెం మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె మల్లారెడ్డి 6 నెలల మనవడు అద్విక్ రెడ్డి హైదరాబాద్‌లోని రెయిన్ బో ఆసుపత్రిలో గుండె సంబంధిత చికిత్స పొందుతుండగా ఈరోజు బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఆసుపత్రికి వెళ్లి బాబును పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి అద్విక్ రెడ్డి త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

# చర్ల కాంగ్రెస్‌లో 'పదవి' మంట




**- వర్గపోరుతో రోడ్డున పడ్డ విభేదాలు**

**- చర్ల నుండి హైదరాబాద్ కు చేసిన సీటు మేటర్**

**- అధిష్టానం తీర్పు మారుతుందా?**

చర్ల, మే 30 (విజన్ ఆంధ్ర): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కాంగ్రెస్ పార్టీలో రాజకీయం రసవత్తరంగా మారింది, మండల అధ్యక్ష పదవి కేటాయింపులు పార్టీలో తీవ్ర అసమ్మతి జ్వాలలను రగిల్చాయి, ఎప్పటి నుంచో నడుస్తున్న వర్గపోరు కాస్తా, తాజా పదవుల ప్రకటనతో ఒక్కసారిగా వీధికెక్కింది,దీంతో చర్ల కాంగ్రెస్‌లో అసలు ఏం జరుగుతోంది? ప్రకటించిన పదవి కొనసాగుతుందా? లేక అధిష్టానం వెనక్కి తగ్గుతుందా? అనే చర్చ జోరుగా సాగుతోంది,

**సీటు కోసం 'ప్లేట్' మార్చినా దక్కని ఊరట**

మండలంలో పార్టీ కోసం మొదటి నుంచి జెండా మోసిన నాయకులను కాదని, పదవుల కోసం 'ప్లేట్' మార్చి (పార్టీలు మారి) వచ్చిన వారికి పెద్దపీట వేస్తున్నారంటూ స్థానిక శ్రేణుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది, సీటు కోసం ఎంతగా ప్రయత్నించినా, చివరి నిమిషంలో సమీకరణాలు మారడంతో ఆశావహులు భగ్గుమంటున్నారు,

**మండల ప్రజల్లో అయోమయం**

నిరంతరం రెండు వర్గాలుగా విడిపోయి, ఒకరిపై ఒకరు ఆధిపత్యం కోసం కొట్టుకుంటున్న కాంగ్రెస్ నేతల తీరును చూసి మండల ప్రజలు పెదవి విరుస్తున్నారు, ప్రజా సమస్యలను పక్కనబెట్టి, కేవలం సొంత పదవుల కోసమే ఈ కొట్లాటలా ? అంటూ స్థానికులు కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం కోల్పోయే పరిస్థితి వస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు,

**ప్రకటించిన పదవి కొనసాగేనా**

ప్రస్తుతం ప్రకటించిన మండల అధ్యక్ష పదవి సజావుగా సాగుతుందా లేదా అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది, అసమ్మతి వర్గం అధిష్టానంపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం, తమకు న్యాయం జరగకపోతే ఊరుకునేది లేదని, భవిష్యత్ కార్యాచరణకు సిద్ధమవుతామని హెచ్చరిస్తుండటంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్కంఠ నెలకొంది,

అధిష్టానం తీర్పులో మార్పు వస్తుందా?

చర్లలో రాజుకున్న ఈ పదవి మంట ను చల్లార్చడానికి కాంగ్రెస్ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది

**కయ్యాల కాంగ్రెస్ పెదవి విరుస్తున్న చర్ల ప్రజలు**

ఐతే నిరంతరం రెండు వర్గాలుగా విడిపోయి, ఒకరిపై ఒకరు ఆధిపత్యం ప్రదర్శించుకోవడానికే సరిపోతోందని, ప్రజా సమస్యలను పట్టించుకునే నాథుడే కరువయ్యాడని చర్ల మండల ప్రజలు పెదవి విరుస్తున్నారు, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, ప్రజల కష్టాలను పక్కనబెట్టి, కేవలం సొంత పదవుల కోసమే ఈ స్థాయిలో కొట్లాటలు పెట్టుకోవడంపై స్థానికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు,

ఈ గ్రూపు రాజకీయాల వల్ల కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఉన్న విశ్వాసం సడలిపోయే ప్రమాదం ఉందని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.